RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 224, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 22 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

## జీ20 సమ్మిట్‌పై మాటల యుద్ధం.. దక్షిణాఫ్రికా ప్రకటనను ఖండించిన అమెరికా



జోహన్నెస్‌బర్గ్ జీ20 సదస్సును బహిష్కరించిన అమెరికా

సమ్మిట్‌లో అమెరికా పాల్గొంటోందన్న దక్షిణాఫ్రికా అధ్యక్షుడు

ఈ వార్తలను తీవ్రంగా ఖండించిన ట్రంప్ ప్రభుత్వం

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరగనున్న జీ20 సదస్సులో తాము పాల్గొంటున్నామంటూ వస్తున్న వార్తలను అమెరికా తీవ్రంగా ఖండించింది. ఈ సదస్సును బహిష్కరించాలన్న నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. సదస్సులో పాల్గొనేందుకు అమెరికా అంగీకరించిందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా మిగతా.. 2లో

## తీవ్ర అన్యాయం జరుగుతోంది..

## వాదనలు వినిపించండి: చంద్రబాబుకు జగన్ లేఖ

### టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిబద్ధతను చూపించాలి

- రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం
- 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని లేఖలో పేర్కొన్నారు
- రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ వైఖరిని జగన్ లేఖలో ఎత్తి చూపారు.





: ఏపీ , తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీ పంచాయితీ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే రాష్ట్రానికి తీవ్ర మైన అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు కు లేఖ రాశారు. రాబోయే విచారణలో మిగతా.. 2లో

## ఆరు లైన్లుగా రీజనల్ రింగ్ రోడ్డు..

## హైబ్రిడ్ యాన్యుటీ మోడల్లో నిర్మాణం..

### హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి లక్ష్యాలకు తగ్గట్టుగా దీన్ని తీర్చిదిద్దారు

- ఇటీవల ట్రిపుల్ ఆర్ నార్త్‌కు కేంద్రం అనుమతులు
- వచ్చే నెలలో టెండర్లు పిలిచేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) ఇంజినీర్లు రెడీ
- నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లకు మారుస్తూ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- పెరిగిన అంచనాల ప్రకారం 161.5 కిలో మీటర్ల ఆరు లేన్ల రోడ్డు నిర్మాణానికి రూ.15,627 కోట్లు ఖర్చు




రాష్ట్ర అభివృద్ధిలో అత్యంత కీలకం గా భావిస్తున్న రీజినల్? రింగ్? రోడ్డు (ట్రిపుల్ ఆర్) లో కీలక మైన ఉత్తర భాగం పనులు ఇక ఊపందుకోనున్నాయి. ఇటీవల ట్రిపుల్ ఆర్ నార్త్‌కు కేంద్రం అను మతులు ఇవ్వ డంతో వచ్చే నెలలో టెం డర్లు పిలి చేందుకు మిగతా.. 2లో

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఆలయ సంప్రదాయాల ప్రకారం రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన టీటీడీ

వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించిన రాష్ట్రపతి

హైదరాబాద్, పుట్టపర్తి కార్యక్రమాలలో పాల్గొననున్న ద్రౌపది ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం పద్మావతి అతిథి గృహం నుంచి బయలు దేరిన ఆమె, తిరుమల సంప్రదాయం ప్రకారం మిగతా.. 2లో

## సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు: కేటీఆర్



ఈ-కార్ రేసు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్న కేటీఆర్

కడియంను కాపాడేందుకే దానం నాగేందర్ తో రాజీనామా చేయించే ప్రయత్నం అని ఆరోపణ

అనర్హత వేటు తప్పించుకునేందుకే ప్రభుత్వం ఎత్తుగడ అని విమర్శలు

ముందు జీహెచ్ఎంసీ ఎన్నికలు, తర్వాతే ఉపఎన్నికలు అని జోస్యం

సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ విద్యార్థులకు శుభవార్త..

## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలకు గ్రీన్ సిగ్నల్



- స్కాలర్ షిప్ పెండింగ్ బకాయిల వివాదం కాస్త సద్దుమణిగించింది
- మొత్తం 2,813 కాలేజీలు ఈ నిధులతో లాభం పొందనున్నాయి
- అనంతరం ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో హామీ ఇచ్చినట్టుగానే నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేశారు
- ఈ నేపథ్యంలోనే నిధుల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ

# ”అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యం

# ఫేక్ రాజకీయాలకు చెక్!

### ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం

- రూ.5 లక్షల కోట్ల స్కామ్‌కు సీఎం తెరలేపిండు.. మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- కేవలం 30 శాతం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలి
- తమ ప్రభుత్వం మళ్లీ వచ్చిన తర్వాత నగరంలోని పారిశ్రామిక భూముల లావాదేవీలపై తప్పకుండా విచారణ ఉంటుంది



: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల స్కామ్‌కు తెరలేపాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయన తెలంగాణ భవన్‌లో నిర్వ హించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నగరంలో పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ మిగతా.. 2లో

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ



32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

పోలీసు శాఖలో ప్రధాన విభాగాలకు కొత్త సారథుల నియామకం

చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ బాధ్యతలు

తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధి కారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ మిగతా.. 2లో

## బంగ్లాదేశ్‌లో భారీ భూకంపం..

## 30 సెకన్లపాటు ఊగిపోయిన కోల్‌కతా



బంగ్లాదేశ్‌లో 5.2 తీవ్రతతో భూకంపం

కోల్‌కతా సహా పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రకంపనలు

భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు

## యూకే వలస విధానంలో భారీ మార్పులు.. భారతీయులపై తీవ్ర ప్రభావం!



బ్రిటన్‌లో వలసదారుల సెటిల్‌మెంట్‌పై కొత్త నిబంధనలు

స్థిర నివాసం కోసం 20 ఏళ్ల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి

దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే వారికే ప్రాధాన్యతనిస్తామన్న ప్రభుత్వం

గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా బ్రిటన్ ప్రభుత్వం తమ వలస విధానంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, చట్టబద్ధమైన వలసదారులు సైతం మిగతా.. 2లో

## మయన్మార్ చెర నుంచి 55 మంది ఏపీ వాసుల విడుదల..

## ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం



- థాయ్‌లాండ్ మీదుగా 370 మంది భారతీయులతో కలిసి స్వదేశానికి
- ఢిల్లీలో బాధితులకు ఆశ్రయం
- ఆర్థిక సాయం అందించిన ఏపీ ప్రభుత్వం
- బాధితులంతా విజయవాడ, విశాఖపట్నం వాసులుగా గుర్తింపు

మయన్మార్‌లో సైబర్ నేరగాళ్ల ముఠాల చెరలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరో 55 మంది సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. అధిక జీతాలు వచ్చే ఉద్యోగాల పేరుతో మోసపోయిన వీరిని, భారత ప్రభుత్వం రక్షించి మిగతా.. 2లో

## జగన్ పాలనలో రైతుకు దగా... ఇప్పుడు ఈ కొత్త కార్యక్రమంతో లాభాల బాట: మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



రైతుల సంక్షేమం కోసం 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం

నవంబర్ 24 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు 'పంచ సూత్రాల' రూపకల్పన

గత ప్రభుత్వ హయాంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శ

సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్‌తో రైతు ఆదాయం రెట్టింపు లక్ష్యం

ఆంధ్ర ప్రదేశ్‌లో రైతుల జీవితాలకు కొత్త దిశ చూపి, వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో 'రైతన్నా.. మీకోసం' అనే బృహత్తర కార్యక్రమాన్ని ఈ నెల 24 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా.. 2లో

# జిల్లాలో డోలీ రహిత గ్రామాలు కావాలి

### ”అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యం, ఫేక్ రాజకీయాలకు చెక్!

- పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ లో మన్యం జిల్లా సమీక్ష కమిటీ సమావేశం
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200లకు పైగా గ్రామాలకు రహదారులు వేయడం జరిగింది
- ప్రతి గ్రామానికి ఆటో, ఆంబులెన్స్ వెళ్లాలన్నారు
- ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించాలి
- రైతులకు లాభసాటి వాణిజ్య పంటలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.




: పార్వతీపురం మన్యం జిల్లాలోని గ్రామాలు డోలీ రహిత గ్రామాలు కావాలని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ లో మన్యం జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో జిల్లాలో డోలీ రహిత గ్రామాలను చూడాలన్నారు. ప్రతి గ్రామానికి ఆటో, ఆంబులెన్స్ వెళ్లాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి మిగతా.. 2లో

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
శనివారం - 22 - నవంబర్ - 2025

## యూకే వలస విధానంలో భారీ మార్పులు.. భారతీయులపై తీవ్ర ప్రభావం!

మొదటి పేజి తరువాయి

దేశంలో శాశ్వతంగా స్థిరపడటానికి (సెటిల్‌మెంట్) దరఖాస్తు చేసుకోవాలంటే 20 ఏళ్ల వరకు వేచి ఉండాల్సి రావచ్చు. దేశానికి, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే వారికి, నిబంధనలు పాటించే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ సంస్కరణలు చేపట్టినట్లు హోం సెక్రటరీ షబానా మహమూద్ స్పష్టం చేశారు. ప్రతిపాదిత కొత్త విధానం ప్రకారం, వివిధ రంగాల వారికి వేర్వేరు కాలపరిమితులుంటాయి. నేషనల్ హెల్త్ సర్వీస్ (%చీనూ%)లో పనిచేసే డాక్టర్లు, నర్సులు 5 ఏళ్లకే సెటిల్‌మెంట్‌కు అర్హత సాధిస్తారు. అత్యధికంగా సంపాదించేవారు, పారిశ్రామికవేత్తలు కేవలం 3 సంవత్సరాల్లోనే స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది. అయితే, తక్కువ వేతనం ఉన్న కార్మికులు 15 ఏళ్లు, ప్రభుత్వ ప్రయోజనాలు (బెనిఫిట్స్) పొందే వలసదారులు 20 ఏళు వేచి ఉండాలి. అక్రమ వలసదారులు, వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉన్నవారు స్థిరపడాలంటే 30 ఏళ్లు ఆగాల్సి ఉంటుంది. ఈ మార్పులు 2021 నుంచి యూకేకి వచ్చిన దాదాపు 20 లక్షల మంది వలసదారులపై ప్రభావం చూపనున్నాయి. వీరిలో అత్యధిక నైపుణ్యం కలిగిన వలసదారులుగా ఉన్న భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. అయితే, ఇప్పటికే సెటిల్డ్ స్టేటస్ పొందిన వారికి ఈ నిబంధనలు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త ప్రణాళికలపై 12 వారాల పాటు ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. మరో కీలక మార్పు ఏంటంటే, వలసదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సామాజిక గృహ వసతి వంటివి సెటిల్‌మెంట్ పొందిన వెంటనే కాకుండా, బ్రిటిష్ పౌరసత్వం పొందాకే లభిస్తాయి. "బ్రిటన్‌లో స్థిరపడటం అనేది హక్కు కాదు, అదొక అదృష్టం. దాన్ని సంపాదించుకోవాలి" అని హోం సెక్రటరీ షబానా మహమూద్ వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణలు యూకే సెటిల్‌మెంట్ విధానాన్ని ఐరోపాలోనే అత్యంత కఠినమైనదిగా మార్చనున్నాయి.

## బంగ్లాదేశ్‌లో భారీ భూకంపం.. 30 సెకన్లపాటు ఊగిపోయిన కోల్‌కతా

పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో సంభవించిన భూకంపం పశ్చిమ బెంగాల్‌ను వణికించింది. ఈ ఉదయం కోల్‌కతాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భారత కాలమానం ప్రకారం ఉదయం 10:08 గంటలకు ఈ ప్రకంపనలు సంభవించాయి. బంగ్లాదేశ్‌లోని నర్సింగ్ది ప్రాంతానికి 13 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులోనే భూకంపం రావడంతో ప్రకంపనల తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ ఆకస్మిక పరిణామంతో కోల్‌కతా, దాని శివారు ప్రాంతాల్లోని ప్రజలు భయంతో వణికిపోయారు. అపార్ట్‌మెంట్లు, ఆఫీసుల్లో ఉన్నవారు వెంటనే భవనాలను ఖాళీ చేసి సమీపంలోని ఖాళీ ప్రదేశాలకు చేరుకున్నారు. "నేను ఆఫీస్ కాన్ఫరెన్స్ కాల్‌లో ఉండగా అకస్మాత్తుగా సోఫా కదిలింది. కొన్ని క్షణాల్లోనే అది భూకంపమని అర్థమైంది. ఇంత బలమైన ప్రకంపనలు రావడం నా జీవితంలో ఇదే తొలిసారి" అని బారానగర్‌కు చెందిన ప్రియాంక చతుర్వేది తెలిపారు. అలీపూర్‌కు చెందిన 75 ఏళ్ల రవీంద్ర సింగ్ మాట్లాడుతూ, "ప్రకంపనలు 30 సెకన్లకు పైగా కొనసాగాయి. మొదట నాకు కళ్లు తిరుగుతున్నాయేమోనని కుటుంబసభ్యులు అన్నారు, కానీ అది భూకంపమేనని తర్వాత స్పష్టమైంది" అని చెప్పారు. అయితే, ఈ భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదని పశ్చిమ బెంగాల్ విపత్తు నిర్వహణ శాఖ ప్రాథమికంగా వెల్లడించింది. అధికారులు పరిస్థితిని నిశితంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

## జీ20 సమ్మిట్‌పై మాటల యుద్ధం.. దక్షిణాఫ్రికా ప్రకటనను ఖండించిన అమెరికా

మొదటి పేజి తరువాయి

చేసిన ప్రకటన ఇరు దేశాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. గురువారం అధ్యక్షుడు రామఫోసా మాట్లాడుతూ.. జీ20 సదస్సులో పాల్గొనే విషయంలో ట్రంప్ ప్రభుత్వం మనసు మార్చుకుందని, ఇది చాలా సానుకూల పరిణామమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా ఇక్కడ ఉండటం అవసరమని ఆయన అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలను వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తీవ్రంగా ఖండించారు. "దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ20 అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదు" అని ఆమె స్పష్టం చేశారు. "దక్షిణాఫ్రికా అధ్యక్షుడు అమెరికా గురించి, మా అధ్యక్షుడి గురించి నోరు పారేసుకున్నట్లు గమనించాను. అలాంటి భాషను అధ్యక్షుడు గానీ, ఆయన బృందం గానీ సహించదు" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది జీ20 సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్నందున, కేవలం బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మాత్రమే తమ రాయబారి హాజరవుతారని వైట్‌హౌస్ వివరించింది. దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి మైనారిటీ రైతులపై అక్కడి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ప్రభుత్వం గత కొంతకాలంగా తీవ్ర విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సదస్సు బహిష్కరణ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వపరంగా బహిష్కరణ ఉన్నప్పటికీ, జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన బిజినెస్ 20 (బీ20) కార్యక్రమంలో అమెరికాకు చెందిన పలు వాణిజ్య సంస్థలు పాల్గొనడం గమనార్హం.

## సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

"ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా" అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరిని కాపాడేందుకే దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒకవేళ స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రభుత్వం పరువు పోతుందని, ఆ ముప్పు నుంచి తప్పించుకోవడానికే కాంగ్రెస్ ఈ రాజీనామా డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ముందుగా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉపఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ముందుగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తాయని, ఆ తర్వాతే ఉపఎన్నికలు జరుగుతాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆయన విమర్శించారు.

## ఆరు లైన్లుగా రీజనల్ రింగ్ రోడ్డు.. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్లో నిర్మాణం..

మొదటి పేజి తరువాయి

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) ఇంజినీర్లు రెడీ అవుతున్నారు.నార్త్ పార్ట్‌లోని సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ గ్రామం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి వరకు ఉన్న రోడ్డు నిర్మాణ పనులను నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లకు మారుస్తూ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, తాజాగా దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. పెరిగిన అంచనాల ప్రకారం 161.5 కిలో మీటర్ల ఆరు లేన్ల రోడ్డు నిర్మాణానికి రూ.15,627 కోట్లు ఖర్చు చేయనున్నారు. దీంతో ఇంజినీర్లు టెండర్ ప్రక్రియ స్టార్ట్? చేశారు. గతంలో ఈపీసీ పద్ధతిలో టెండర్లు పిలవగా.. ఇప్పుడు హ్యామ్ మోడల్‌లో పనులు మొదలుపెట్టనున్నారు.

### ఆరు లేన్ల రహదారి

హైదరాబాద్ నగరం చుట్టూ సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు.. హై-స్పీడ్ రవాణా కారిడార్‌ను సృష్టించేందుకు ట్రిపుల్ ఆర్‌ను భారతీమాల-1 ప్రాజెక్ట్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. నగరం విస్తరిస్తున్న కొద్దీ భారీ ట్రాఫిక్‌ను మళ్లించడం, అంతర్రాష్ట్ర కనెక్టివిటీని మెరుగుపరచడం, ఆర్థిక కార్యకలాపాలను పెంపొందించడం, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలను ప్రధాన రహదారులకు అనుసంధానించడం దీని ఉద్దేశం. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి లక్ష్యాలకు తగ్గట్టుగా దీన్ని తీర్చిదిద్దారు. రూ.36 వేల కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 343.5 కిలో మీటర్ల పొడవున నిర్మించాల్సిన రోడ్డును రెండు పార్ట్?లుగా విభజించారు. నార్త్ పార్ట్? 161.5 కిలో మీటర్లు, సౌత్ పార్ట్? 182 కిలో మీటర్లుగా నిర్ణయించారు.

మొదట నార్త్ పార్ట్ పనులు పూర్తిచేయాలని ప్రాజెక్ట్? డీపీఆర్? రెడీ చేశారు. 4 లేన్స్‌తో ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం కోసం రూ.7,104.06 కోట్లతో 2024 డిసెంబర్?లోనే టెండర్లు పిలిచారు. ఆ తర్వాత పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రిపుల్ ఆర్ రోడ్డును ఆరు లేన్లుగా మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో అధికారులు రీ ప్రపోజల్స్? రెడీ చేయించారు. పెరిగిన అంచనాల ప్రకారం నార్త్? పార్ట్? రోడ్డు నిర్మాణానికి రూ.15,627 ఖర్చు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆమోదం లభించింది. హైబ్రిడ్ యాన్యూటీ మోడల్‌లో.. ట్రిపుల్ ఆర్ రోడ్డు నార్త్ పార్ట్ పనులకు సంబంధించి161.5 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను హైబ్రిడ్? యాన్యూటీ మోడల్?(హ్యామ్?) పద్ధతిలో నిర్మించడానికి అధికారులు సిద్ధమయ్యారు. గతంలో ఈపీసీ మోడల్‌లో టెండర్లు పిలవగా..

నిధుల కొరత కారణంగా ఇప్పుడు హ్యామ్? పద్ధతికి మార్పుచేస్తూ ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయం తీసుకున్నది. మొత్తం 6 ప్యాకేజీల్లో పనులు చేపట్టనున్నారు. టెండర్? దక్కించుకున్న సంస్థ రెండున్నరేండ్ల పీరియడ్‌లో పనులు కంప్లీట్? చేయాలి. 15 ఏండ్లపాటు రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలి. రెండున్నరేండ్ల వర్క్? పీరియడ్‌లో టెండర్? కాస్ట్?లో 40 శాతం బిల్లులు చెల్లిస్తారు. మిగిలిన 60 శాతం నిధులను కాంట్రాక్ట్? సంస్థ సొంతంగా లేదా ఏదైనా బ్యాంకులో అప్పుగా తీసుకోవచ్చు. దీనికి ఎన్‌హెచ్?ఏఐ బాధ్యత తీసుకుంటుంది. ఆర్‌బీఐ రేపో రేటు? 3 శాతం ప్రకారం బిల్స్? బకాయిలపై వడ్డీ కలిపి 15 ఏండ్ల పీరియడ్‌లో వాయిదాల పద్ధతిలో చెల్లిస్తారు. ఎన్‌హెచ్‌ఏఐ 60 శాతం నిధులను ప్రతి ఆరు నెలలకు ఒక కిస్తీ చెల్లిస్తుంది. ఈ పద్ధతిలో రోడ్డు నిర్మాణం కంప్లీట్? చేస్తే పనులు పూర్తయ్యాక రోడ్డు టోల్? ట్యాక్స్? వసూలు చేసే బాధ్యత కాంట్రాక్ట్? సంస్థకు ఉండదు.

## "అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యం ఫేక్ రాజకీయాలకు చెక్!

మొదటి పేజి తరువాయి




పేరుతో రూ.5 లక్షల కోట్ల కుంభకోణానికి సీఎం తెరలేపాడని ఆరోపించారు. ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణమని అన్నారు. 9,292 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి కన్నేశాడని అన్నారు. కేవలం 30 శాతం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని.. ఈ పాలసీ ద్వారా కుంభకోణం చేయబోతున్నారని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం కనీసం 100 శాతం నుంచి అత్యధికంగా 200 శాతం ఎస్‌ఆర్‌ఓ రేట్లు చెల్లించాలని నిర్దేశించగా, కాంగ్రెస్ కేవలం 30 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని కొత్త పాలసీ తెచ్చిందని అన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ మీటింగ్‌లో భారీ స్కామ్‌కు ప్లాన్ చేశారని మండిపడ్డారు. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు, అనుచరులు కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారని మీడియాకు వివరించారు. అందుకే ఆగమేఘాల మీద కేవలం ఏడు రోజుల్లో దరఖాస్తులు, మరో ఏడు రోజుల్లో ఆమోదం, 45 రోజుల్లో రెగ్యులరైజేషన్ అంటూ హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

### పారిశ్రామికవేత్తలారా.. బీ కేర్‌ఫుల్

కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన హైదరాబాద్ పారిశ్రామిక భూముల ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ అనేది కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌కు ఏటీఎంగా మారిందన్నారు. ఆ భూములు కొనుగోలు చేసినా.. రెగ్యులరైజేషన్ చేసుకున్నా.. పారిశ్రామికవేత్తలకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆస్తిని అప్పనంగా కొట్టేస్తామంటే కుదరదని అన్నారు. ఈ విషయంలో బీఆర్‌ఎస్ పార్టీ అవసరమైతే న్యాయపోరాటం చేస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం మళ్లీ వచ్చిన తర్వాత నగరంలోని పారిశ్రామిక భూముల లావాదేవీలపై తప్పకుండా విచారణ ఉంటుందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కేవలం రేవంత్ రెడ్డి అవినీతి కోసం ఈ పాలసీలో భాగస్వాములై భవిష్య త్తులో ఇబ్బందులు పడవద్దని పారిశ్రామికవేత్తలకు కేటీఆర్ సూచించారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు రూపొందించిన టీఎస్ ఐ-పాస్ విధానాన్ని పారిశ్రామిక భూములు అమ్మేందుకు కాంగ్రెస్ వాడుతోందని కేటీఆర్ ఆరోపించారు.

## జగన్ పాలనలో రైతుకు దగా... ఇప్పుడు ఈ కొత్త కార్యక్రమంతో లాభాల బాట: మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. రైతును రాజుగా చూడాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, దాన్ని శాశ్వతంగా లాభసాటిగా మార్చడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత. కేవలం మాటలతో కాకుండా, ఇజ్రాయెల్ టెక్నాలజీని అందించి ఉత్పత్తిని పెంచిన ఘనత ఆయనది. ఇప్పుడు అదే స్ఫూర్తితో వ్యవసాయాన్ని గౌరవప్రదమైన వృత్తిగా మార్చేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం" అని వివరించారు.

గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. "జగన్ రెడ్డి పాలనలో విత్తనం నుంచి పంట విక్రయం వరకు ప్రతీ దశలోనూ రైతులను దగా చేశారు. ఆయన హయాంలో వ్యవసాయం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించారు. అమ్ముకున్న పంటకు కూడా డబ్బులు చెల్లించలేని దుస్థితిని సృష్టించారు. రైతు ద్రోహి అయిన జగన్ రెడ్డి ఎగ్గొట్టిన రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించింది. డ్రిప్, మైక్రో ఇరిగేషన్ వంటి పథకాలను అటకెక్కించి రైతాంగాన్ని అయోమయంలోకి నెట్టారు" అని ఆయన విమర్శించారు.

వ్యవసాయ నవశకానికి 'పంచ సూత్రాలు'

రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపి, వ్యవసాయ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 'పంచ సూత్రాల'ను రూపొందించిందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ సూత్రాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు.

1. నీటి భద్రత: ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయడం, భూగర్భ జలాలను రైతులకు అందుబాటులోకి తేవడంపై దృష్టి పెడతాం. 90 శాతం సబ్సిడీతో డ్రిప్, మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించి నీటి ఆదాతో పాటు దిగుబడి పెంచుతాం.
2. డిమాండ్ ఆధారిత పంటలు: మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక ధర, రెట్టింపు లాభం సాధించవచ్చు.
3. అగ్రిటెక్ వినియోగం: వ్యవసాయంలో డ్రోన్లు, ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచుతాం. భూసార పరీక్షల ఆధారంగా శాస్త్రీయ సాగు పద్ధతులను ప్రోత్సహించి రైతు శ్రమను తగ్గించి, నాణ్యతను పెంచుతాం.
4. ఫుడ్ ప్రాసెసింగ్: పంటలకు విలువ జోడించడం ద్వారా రైతుకు రెట్టింపు ఆదాయం కల్పిస్తాం. మామిడిని పల్ప్‌గా, మిర్చిని పొడిగా మార్చే ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించడం ద్వారా స్థిరమైన ఆదాయానికి బాటలు వేస్తాం.
5. ప్రభుత్వ మద్దతు: కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రకటించి పంటలను కొనుగోలు చేస్తాం. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇప్పటికే 'అన్నదాత సుఖీభవ ప్లస్ పీఎం కిసాన్' కింద 46.85 లక్షల మంది రైతులకు రూ. 6,310 కోట్లు జమ చేశాం.

నవంబర్ 24 నుంచి 29 వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, రైతు జీవితంలో ఒక విప్లవమని, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ వ్యవసాయం స్వర్ణయుగంలోకి అడుగుపెడుతోందని శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## జిల్లాలో డోలీ రహిత గ్రామాలు కావాలి

మొదటి పేజి తరువాయి

వచ్చాక 200లకు పైగా గ్రామాలకు రహదారులు వేయడం జరిగిందన్నారు. మిగిలిన 284 గ్రామాల్లో రానున్న రెండేళ్లలో రహదారుల పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రహదారుల నిర్మాణంలో అటవీశాఖ అభ్యంతరాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. రైతులకు లాభసాటి వాణిజ్య పంటలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం

సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికత, సంకల్పంతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు సాగు ఓతోం దన్నారు. ?ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్' హామీలు, పెంచిన పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజ లకు వేగంగా, పారదర్శకంగా అందుతున్న తీరును పరిశీలించామన్నారు. ?పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రతి పౌరుడికి సుపరిపాలన అందించేందుకు, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాల అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. "అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యం, ఫేక్ రాజకీయాలకు చెక్! సీఎం చంద్రబాబు నినాదం అని స్పష్టం చేశారు.

## తెలంగాణ విద్యార్థులకు శుభవార్త.. స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలకు గ్రీన్ సిగ్నల్

గత కొన్ని రోజులు తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన స్కాలర్ షిప్ పెండింగ్ బకాయిల వివాదం కాస్త సద్దుమణిగించింది. ఈ సమస్యను ప్రభుత్వం తాజాగా పరిష్కరించింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ రూ.161 కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ చర్యతో డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ ఇలా మొత్తం 2,813 కాలేజీలు ఈ నిధులతో లాభం పొందనున్నాయి. ప్రజాభవన్‌లో గురువారం సాయంత్రం జరిగిన సమీక్షా సమావేశంలో విద్యా, ఆర్థిక శాఖల అధికారులు పెండింగ్ మొత్తాలను ఖరారు చేశారు. నెలలుగా బకాయిలు క్లియర్ కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలేజీల యాజమాన్యాలు ఇటీవల బంద్‌లు, నిరసనలతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో హామీ ఇచ్చినట్టుగానే నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలోనే నిధుల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లేదా కాలేజీలపై ఆర్థిక భారాలు పడకుండా వ్యవస్థను స్థిరపరచడం ప్రభుత్వ లక్ష్యం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఏర్పడిన ఆర్థిక గందరగోళాన్ని దశలవారీగా సరిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇక ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థలో మార్పుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కూడా పనిచేస్తుందన్నారు.ద

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

మొదటి పేజి తరువాయి




అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ (పర్సనల్) వంటి అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించింది. మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి, ఏడీజీ (పర్సనల్) గా చౌహాన్, నాగర్ కర్నూలు ఎస్పీగా సంగ్రామ్ పాటిల్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్ర, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్, వనపర్తి ఎస్పీగా సునీత, నార్కోటిక్ ఎస్పీగా పద్మలను బదిలీ చేసింది. మల్కాజ్‌గిరి డీసీపీగా శ్రీధర్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ఖార్గే, టాస్క్‌ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్, సీఐడీ డీజీగా పరిమళ నూతన్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎం. చేతనలు నియమితులయ్యారు.

## మయన్మార్ చెర నుంచి 55 మంది ఏపీ వాసుల విడుదల.. ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

థాయ్‌లాండ్ మీదుగా ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి తరలించింది. మొత్తం 370 మంది భారతీయులను స్వదేశానికి తీసుకురాగా, వారిలో 55 మంది ఏపీకి చెందిన వారు ఉన్నారు. బాధితులంతా విజయవాడ, విశాఖపట్నం నగరాలకు చెందిన వారని ఏపీ ప్రభుత్వ అధికారులు గుర్తించారు. ఢిల్లీ విమానాశ్రయంలో భారత ప్రభుత్వ అధికారులు వారిని ఏపీ భవన్ సిబ్బందికి అప్పగించారు. వెంటనే వారిని ఏపీ భవన్‌కు తరలించి, తాత్కాలిక వసతి, భోజన సదుపాయాలు కల్పించారు. మయన్మార్‌లో నేరగాళ్లు వారి మొబైల్ ఫోన్లు, డబ్బు లాక్కోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించింది. అనంతరం రైల్వే అధికారులతో సమన్వయం చేసి, ఎమర్జెన్సీ కోటాలో టిక్కెట్లు ఖరారు చేశారు. వీరంతా ఈరోజు తమ స్వస్థలాలకు రైళ్లలో బయలుదేరనున్నారు. కష్టకాలంలో తమను ఆదుకుని, అన్ని ఏర్పాట్లు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే 24 మందిని ప్రభుత్వం రక్షించగా, తాజా ఆపరేషన్‌తో మయన్మార్‌లోని సైబర్ ముఠాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం రక్షించిన వారి సంఖ్య 79కి చేరింది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటి పేజి తరువాయి

తొలుత శ్రీ భూ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మహాద్వారం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించుకున్న అనంతరం రాష్ట్రపతి గర్భాలయంలోకి ప్రవేశించి శ్రీవారి మూలవిరాట్టును దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్, ఈవో కలిసి శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, 2026 టీటీడీ క్యాలెండర్, డైరీలను అందజేశారు. గురువారమే తిరుపతికి చేరుకున్న రాష్ట్రపతి, మొదట తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్ 2025ను ఆమె ప్రారంభించనున్నారు. రేపు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలలో ఆమె పాల్గొంటారు.

## తీవ్ర అన్యాయం జరుగుతోంది.. వాదనలు వినిపించండి: చంద్రబాబుకు జగన్ లేఖ

మొదటి పేజి తరువాయి

కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ -II ముందు ఏపీ వాదనను బలంగా వినిపించాలని కోరారు. కృష్ణా నదిలో **763 TMC**ల నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని, కేఆర్‌ఎంబీ అంగీకరిస్తే రాష్ట్రం తీవ్ర అన్యాయానికి గురవుతుందని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు **KWDT -II** ముందు తన తుది వాదనలను సమర్పించి అన్యాయమైన పునర్విభజనను నిరోధించాలని లేఖలో పేర్కొన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ వైఖరిని జగన్ లేఖలో ఎత్తి చూపారు. 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు పని చేశారని, ఆసయంలోనే ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ పరిణామం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హక్కులను తీవ్రంగా దెబ్బతీస్తుందని అప్పటి ప్రతి పక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ నిజాయితీ లేని వైఖరి కారణంగానే, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి అనుమతి ఇచ్చిందన్నారు. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులు కుందని లేఖలో పేర్కొన్నారు. మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది, దీనిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడు కోవాలి. ఈ కీలక సమయంలో టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిబద్ధతను చూపించాలి. కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయిం చిన 512 టిఎంసి నికర నీటిలో ఒక టిఎంసి అయినా కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టిడిపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి." అని లేఖలో జగన్ డిమాండ్ చేశారు.

## కర్ణాటక సీఎం మార్పు అంశం... కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్

### ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న డీకే శివకుమార్

### గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన

### కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

స్పందించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

## కారంపూడి వీర్లగుడి తిరనాలలో రీడ్స్ ఎన్జీఓ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 21(నేటి శుభోదయ): మాచర్ల నియోజకవర్గం,కారం పూడి గ్రామంలోన వీర్ల గుడి తిరనాల వద్ద రీడ్స్ ఎన్జీఓ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి/ఎయిడ్స్ అవగాహన శిబిరం మరియు అవగాహనా స్టాల్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా డా.రమ్య పాల్గొని, గ్రామ ప్రజలకు హెచ్ ఐ వి/ఎయిడ్స్ నిరోధక చర్యలు, పరీక్షల అవసరం, చికిత్స విధానాలు వంటి ముఖ్య అంశాలను వివరించారు. శిబిరం నిర్వహణలో రీడ్స్ ఎన్జీఓ ప్రోగ్రామ్ మేనేజర్ కోమలి , అధ్యక్షత వహించారు అవుట్రీచ్ వర్కర్లు కోటేశ్వరి, చెన్నమ్మ, నాగరాజు మరియు రామాదేవి, పీర్ ఎడ్యుకేటర్ ధన లక్ష్మీ గారు చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలు శిబిరాన్ని సందర్శించి ప్రచార పత్రాలు స్వీకరించడం, సందేహాలు అడిగి వివరాలు తెలుసుకోవడం ద్వారా మంచి స్పందన వ్యక్తం చేశారు. సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరం విజయవంతంగా పూర్తికాగా, భవిష్యత్లో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించే సంకల్పాన్ని రీడ్స్ ఎన్జీఓ ప్రకటించింది.

## ఫార్ములా ఈ కార్ రేసులో నన్ను రేవంత్ రెడ్డి అరెస్ట్ చేయలేడు

### - మాజీ మంత్రి కేటీఆర్!



నేటి శుభోదయ ప్రతినిధి : ఫార్ములా-ఈ కార్ కేసులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ మంత్రి,కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కేటీఆర్ స్పం దించారు. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. చేసుకోనివ్వండి. నేను తప్పు చేయలేదు. లై డిటెక్టర్ టెస్టుకు కూడా నేను రెడీ అయ్యా. ఇంతకు మించి చెప్పేదేం లేదు. అయినా, సీఎం రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయడు అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నన్ను అరెస్టు చేసే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు.. నా అరెస్టు జరగదు. ఆ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపుల వ్యవ హారంపై మాట్లాడుతూ.. దానం నాగేంద్రతో రాజీనామా చేయించి.. కడియం శ్రీహరిని కాపాడే ప్రయత్నం జరుగుతుందని కేటీఆర్ అన్నారు. దానం కాంగ్రెస్ గుర్తుపై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి దొరికిపోయాడు. అనర్హత వేటు పడితే ఇజ్జత్ పోతుందని రాజీనామా చేపిస్తున్నారు. సాంకేతిక సాకులు చూపి కడియంను కాపాడే ప్రయత్నం చేస్తు న్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నిక కంటే ముందే గ్రేటర్ ఎన్నికలొస్తాయని కేటీఆర్ అన్నారు. అలాగే హైదరాబాదులో అతిపెద్ద భారీ భూ కుంభ కోణం జరుగుతుంది, 9,300 ఎకరాల కుంభ కోణం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం చేస్తుంది. మొన్న జరిగిన రేవంత్ రెడ్డి, కేబినె ట్ భేటీలో 5 లక్షల కోట్ల ఆస్తులను కొట్టే సేందుకు తెరలేపిందన్నారు.

### పోలీస్ అకాడమీ- చేవెళ్ల- మన్నెగూడ జాతీయ రహదారి విస్తరణ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించిన ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు...



నేటి శుభోదయ ప్రతినిధి 20 నవంబర్ : పోలీస్ అకాడమీ- చేవెళ్ల- మన్నెగూడ జాతీయ రహదారి విస్తరణ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించిన ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు... ఇట్టి కార్యక్రమం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పరిగి,తాండూర్ ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి,మనోహర్ రెడ్డి తదితరులతో పాటు గ్రీన్ ట్రిబ్యునల్ లో చెట్లపై కేసులు వేసిన వారు ముఖ్యమంత్రి ని కలిసిన నేపథ్యంలో కేసు విత్ డ్రా చేసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపి,వారిని సన్మానించారు. ఈ సందర్భంగా 954 చెట్లను ఎట్టి పరిస్థితుల్లో పరిరక్షించాలని ఆదేశించారు.రోడ్డును యుద్ధ ప్రాతిపదికపై,నాణ్యతతో,సకాలంలో పూర్తి అవుతుందన్నారు.

## ఎట్టకేలకు గండీ పూడ్చివేత...

### గండీ పుడ్చుటలో శ్రీ చక్ర సిమెంట్ కీలక పాత్ర



నేటి శుభోదయ 22 నవంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : కారంపూడి మండలం నేటివార్త ప్రతినిధి కోట సాగర్ సుమారు నిన్న రాత్రి 11 గంటల నుండి రెవిన్యూ, నీటిపారుదల శాఖ, ప్రజాప్రతి నిధులు, పంచాయతీ శాఖలు గండీని నిలువరించడంలో శ్రమించారు. శ్రీ చక్ర సిమెంట్ సాకారంతో గండీని నిలువరించడానికి హైవీబులడోజర్లు, మట్టి ట్రిప్పర్లను అందించిన వైనం, అన్ని శాఖలతో పాటు రాత్రి నుండి అందుబాటులో చక్ర సిమెంట్ సిబ్బంది



## ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ : వికారాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారి కె. నారాయణ రెడ్డి, ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో, ఎస్పీ గారు జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, అలాగే వివిధ పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన పూర్తి చేయాల్సిన కేసులను వెంటనే ముగించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, సామాన్యులకు న్యాయం అందించడంలో ఆలస్యం జరగకూడదని,



ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ వేగంగా పూర్తి కావాలని ఎస్పీ తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాక, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా హైవేలపై మరియు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఎస్పీ గారు తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి, దర్యాప్తును వేగవంతం చేయాలని, వారికి తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అందరూ ప్రజలకు పోలీస్ సేవలు అందుబాటులో ఉండేలా, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ప్రతి కేసు దర్యాప్తులో శిక్షా శాతం (కన్విక్షన్ రేటు) పెరిగే విధంగా పకడ్బందీగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఆన్‌లైన్ మోసాలు (సైబర్ నేరాలు) నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ కె. నారాయణ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ గారు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, డిసిఆర్‌బి డీఎస్పీ జానయ్య జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

ఏన్కూర్ ,నవంబర్ 21,(నేటి శుభోదయం)::: ఉమ్మడి ఖమ్మం జిల్లా ట్రైబల్ మీట్ క్రీడా పోటీల్లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో అసాధారణమైన ప్రతిభను కనబరిచి వివిధ క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయికి 9 మంది విద్యార్థులు ఎంపికైనారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు,సీనియర్ ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ...... పాల్వంచలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ యందు ఇటీవల జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మాల పోచారం పాఠశాల విద్యార్థులు తొమ్మిది మంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని వారిని ప్రశంసిస్తూ అభినందించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి.ఈ.టీ)అజ్మీర సుస్మిత కృషి ప్రశంసనీయమని వారిని కొనియాడారు.క్రీడలు నిజ జీవితంలో శారీరక ఆరోగ్యం,మానసిక ప్రశాంతత,శారీరక దారుణ్యానికి దోహద పడతాయన్నారు. విద్యతోపాటు క్రీడారంగంలో రాణించి దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని వారు కోరారు.డిసెంబర్ నెలలో ఏటూర్ నాగారంలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడల్లో చక్కటి ప్రతిభ చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోరారు. అండర్ - 17 కబడ్డీ క్రీడా పోటీల్లో బి.మున్నా,కే. దేవ,బి.మహేందర్,అండర్ -14 కబడ్డీ క్రీడా పోటీల్లో బి. అఖిలాష్,బి.ప్రసాద్, ఆర్.కృష్ణ మణికంఠ, అండర్ - 17 వాలీబాల్ క్రీడా పోటీల్లో బి.నందు కుమార్, అండర్ - 17 చెస్ పోటీల్లో కే. నరేష్,అండర్ - 14 చెస్ పోటీల్లో యస్. విజయ్, క్యారం బోర్డ్ పోటిల్లో బి.వేణుగోపాల్,లాంగ్ జంప్ పోటీల్లో కె.దేవ,100 మీటర్ల పరుగు పందెంలో బి.నందు కుమార్ లు ఎంపికైనారు.ఎంపికైన విద్యార్థులను డిప్యూటీ వార్డెన్ బి.రవి,పిఈటీ ఏ.సుస్మీత, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.సింగ్యా,బి.రవి, వి.రమేష్, జె.నాగేశ్వరరావు, యం.చందర్ రావు, డి.వెంకటరమణ, హరియానాయక్,ఉష శ్రీ, పి.శ్రీనివాస్,శ్యామల, సౌందర్య తదితరులు అభినందించారు.



## అతిరథమహారధులందరూ కలిశారు...

### స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర! నిర్వహించారు... ఎం.డి.వో!ఇమ్మానియల్... జడ్పీ.టి.సి!వాళ్ళ రంగారెడ్డి... బొర్రా నరేష్ కుమార్.. ములకాల సాయికృష్ణ.



వి.ఆర్.పురం నవంబర్21(నేటి శుభోదయ ప్రతినిధి): అతిరథమహారధులు కలయిక స్వచ్ఛఆంధ్రా-స్వర్ణాంధ్ర, నాంది పలికింది. అల్లూరి సీతారామరాజు జిల్లా,వరరామచంద్రాపురం,



మండలకేంద్రంలో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివరాలు ఇలా! స్థానిక సర్పంచ్ సోడి నర్సమ్మ,ఎం.పి.డి.వో, ఇమ్మానియల్(మండల అభివృద్ధి అధికారి)నేతృత్వంలో కూటమి నాయకులు జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,కలిసిరాగా మండల హెడ్ క్వార్టర్ లో అందరూ తట్టా,బుట్టా,చీపురు,పార, పలుగు,పట్టి,స్వచ్ఛఆంధ్ర నిర్వహించారు.ఎక్కడ చెత్త అక్కడే ట్రాక్టర్



లో లోడ్ చేసిచెత్తసేకరణ షెడ్ లో వేశారు.సుమారు4 ట్రక్కుల చెత్త సేకరించి సుదూర ప్రాంతంలో ఉన్న షెడ్ కు చేర్చారని చెప్పారు. ప్రజాప్రతినిధులు,పార్టీఅధ్యక్షులు ఈఅద్భుతమైన స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర, పాల్గొనడం,మండల కేంద్రంలో పలువురిని ఆకర్షించింది. ప్రజలు ఏకాగ్రతతో దీక్షణంగా వీక్షించారు. పారిశుద్ధ్య కార్మికులకు జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,అందరికీ సుమారు 25 మందికి కండువాలు అందించారు.ఈసందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ,అప్పుడప్పుడు ప్రజల్లోతిరిగి ఇలా పనిచేస్తే ఆ తృప్తేవేరని వారన్నారు. ప్రజలతోమమేకమై పనిచేస్తే ప్రజల్లో వారి భావాలు తెలుసుకునే అవకాశం ఉందని,వారి కష్టాలు, వారి ఇబ్బందులు తెలుసుకునే అవకాశం కుదిరిందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను దగ్గరా చూసేఅవకాశం ఎం.పి.డి.వో, కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు.ప్రజలకు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు,పారిశుద్ధ్య కార్మికుల కు ఒకే విధంగా తారతమ్యం లేకుండా,చేయి,చేయి,కలిపి చెత్త సేకరించడంఅద్భుతమైన కార్యక్రమంగా!వారు అభివర్ణించారు.ఏది ఏమైనా!శుక్రవారం మంచి కార్యక్రమం నిర్వహించి ఒక మంచి ఒరవడి సృష్టించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు,రేఖపల్లి సెక్రటరీ దుర్గా ప్రసాద్,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మనాయుడు ఆశయాలను కొనసాగిద్దాం



కారంపూడి నవంబర్ 21,( నేటి శుభోదయ): కులమతాలకు అతీతంగా బ్రహ్మనాయుడు ఏర్పాటుచేసిన చాపకూటి (సహపంక్తి భోజనాలు) ను కొనసాగించాల్సిన బాధ్యత పల్నాటి ప్రాంత ప్రజల పై ఉందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. శుక్రవారం పల్నాటి వీరారాధనోత్సవాలలో భాగంగా మందపోరు రోజున చాపకూటి కార్యక్రమం వీర్ల దేవాలయంలోని చాపకుడు మండపంలో జరిగింది. వీర్ల దేవాలయంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు,నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబు, గురజాల డి.ఎస్.పి జగదీష్, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఆనాడు బ్రహ్మానాయుడు ఉపయోగించిన ఖడ్గాని పరిశీలించారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అగ్రవర్ణాలను ఆలయ ప్రవేశం చేయించి మాల కన్నమదాసును సర్వసైన్యాధ్యక్షుడిగా చేశారన్నారు. బ్రహ్మనాయుడు మానవతావాది సాంఘిక విప్లవాదన్నారు. ఆయన ఆశయాలను,





సిద్ధాంతాలను నేటికీ అమలవుతూనే ఉన్నాయి అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పల్నాటి ఉత్సవాలను, పల్నాటి చరిత్ర, చిహ్నాలను దేశ నలుమూలల తెలిసే విధంగా నిర్వహించాలని అన్నారు అని ఆమె తెలియజేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచంలోనే దైవాలకు పూజలు చేయటం రోమ్ నగరంలో చేస్తారని, తరువాత దైవాలకు పూజలు చేయడం కారంపూడిలో మాత్రమే జరుగుతుందన్నారు. కారంపూడి ఎస్సై వాసు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, తహసిల్దార్ వెంకటేశ్వర నాయక్, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, రాష్ట్ర



వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, టిడిపి సీనియర్ నాయకులు బోల్నెడి శ్రీనివాసరావు, కారంపూడి మండలం పార్టీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, టిడిపి సీనియర్ నాయకులు మునుగోటి సత్యం, చప్పిడి రాము, ఉన్నం లక్ష్మీనారాయణ, సర్పంచ్ బానవత్ సరస్వతి బాలు నాయక్, కటికల బాలకృష్ణ, తండ మస్తాన్ జానీ, ఎస్ పి ఆర్ కృష్ణ, పూర్ణయ్య, కర్నాటి మహేష్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మండలంలో కేంద్రంలో స్పెషల్ డ్రైవ్!...




వి.ఆర్.పురం,నవంబర్21(నేటి శుభోదయ ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన సుస్థిరాభివృద్ధి, లక్ష్యాలలో భాగంగా థీమ్ 5 క్లీన్"అండ్" గ్రీన్ పంచాయతీ ప్రగతిసాధించే దిశగా పంచాయతీరాజ్ కమిషనర్,వి.ఆర్.కె,కృష్ణతేజ, ఆదేశాలమేరకు వరరామచంద్రాపురం,మండలంలో వడ్డిగూడెం



గ్రామపంచాయతీ పరిధిలో వరరామచంద్రాపురం, గ్రామంలోఅన్నీ వీధులలో పరిశుభ్రత కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని పంచాయతీల గ్రీన్ గార్డ్స్ శిక్షణలోభాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానియల్, పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమమును వడ్డిగూడెం పంచాయతీ సర్పంచ్ సోడే నర్సమ్మ, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగినది.ఈకార్యక్రమంలో స్థానిక జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, కూటమి వడ్డిగూడెం శివాయ దేవస్థానం చైర్మన్ బొర్రా ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, జనసేన పార్టీఅధ్యక్షులు,ములకాల సాయికృష్ణ,మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, మండల ప్రజాప్రతినిధులు,అన్ని పంచాయతీల కార్యదర్శిలు, రేఖపల్లి పంచాయతీ సెక్రెటరీ దుర్గా ప్రసాద్, మరియు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు, పాల్గొనడం జరిగినది.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు

### చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం



నేలకొండపల్లి, నేటి శుభోదయ : విద్యార్థులు మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతోపాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు, మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి సిహెచ్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక నేలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను వారు ప్రారంభించారు. టాలెంట్ టెస్టులో మండల వ్యాప్తంగా 17 ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెం గెలుచుకోగా, ద్వితీయ స్థానాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తృతీయ స్థానాన్ని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల గెలుచుకున్నాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్, ద్వితీయ స్థానాన్ని కొత్త కొత్తూరు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్, తృతీయ స్థానాన్ని చెరువుమాదారం చైతన్య భారతి విద్యాలయం గెలుచుకున్నాయి. పోటీలలో గెలుపొందిన విజేతలకు జన విజ్ఞాన వేదిక వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష కార్యదర్శులు సుంతరమోని నాగార్జున, సిహెచ్ భాస్కర్ రెడ్డి, జిల్లా బాధ్యులు ఇ .వెంకటేశ్వర్లు, బి రవి, కన్నెగంటి వెంకటయ్య, జయరాజు, బి తిరుమల ప్రసాద్, పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా లోని మత్స్య విత్తన కేంద్ర

### ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



వైరా నవంబర్ 21 నేటి శుభోదయం : వైరాలోని మత్స్య విత్తన కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు జిల్లా మత్స్యకారుల సంఘం ప్రెసిడెంట్ శ్రీ మామిడి



వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాను జిల్లా మత్స్య శాఖ అధికారి ఖమ్మం జి శివప్రసాద్ హాజరై సంఘ నాయకులకు సలహాలు సూచనలు చేపల వేటల గురించి వాటి మెలుపూలు గురించి చేపల ఉత్పత్తిని పెంచే విధంగా ఫెర్టిలైజర్స్ వాడి భూసారం పెంచాలని అధిక దిగుబడి సాధించగలమని ఇంకా మరిన్ని సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలోని జి కిషోర్ అసిస్టెంట్ రిజిస్టర్ ఆపరేటర్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు. సహకార సంఘాలు అధ్యక్షులు స్థానిక కార్యదర్శులు సిబ్బంది. ఈ బెనర్జీ రాజేష్ వెంకటరమణ నరసింహారావు పాల్గొన్నారు

## సాంఘిక సంక్షేమ గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



వైరా నవంబర్ 21 నేటి శుభోదయం: ఖమ్మం జిల్లాకలెక్టర్ఆదేశానుసారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కొరకైదరఖాస్తులనుఆహ్వానిస్తున్నట్లు ఖమ్మం జిల్లా సమన్వయ అధికారి శ్రీమతి సిహెచ్ జ్యోతి తెలిపారు. మిగిలి ఉన్న సీట్ల కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ వి టి జి సెట్ - 2025, బి ఎల్ వి సెట్ 2025 రాసిన వారితో పాటు రాయని వారు కూడా దరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక క్రింద ఇవ్వబడిన సూచనల ప్రకారం విధంగా జరుగుతుంది.ప్రతి దరఖాస్తుదారుడు కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాల జిరాక్స్ లను తప్పనిసరిగా అప్లికేషన్ తో పాటు జతపరచవలెను. గ్రామీణ దరఖాస్తుదారులకు సంవత్సరానికి ఆదాయ పరిమితి రూ.1.50 లక్షలు, పట్టణ దరఖాస్తుదారులకు సంవత్సరానికి రూ.2.00 లక్షలు ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవటానికి అర్హులు.వీటి జి సెట్-2025, బి ఎల్ వి సెట్ -2025 పరీక్ష వ్రాసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది.పరీక్ష రాయని వారిలో అనాథలకి (తల్లి మరియు తండ్రి ఇద్దరు కోల్పోయినవారు మొదట సీట్లు కేటాయించి మిగిలినవారికి లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేసి సీట్లని భర్తీ చేయటం జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25.11.2025 సాయంత్రం 5.00 గం. లోపు దరఖాస్తుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాల ఖమ్మం నందు ఇవ్వవలెను. పరీక్ష రాసిన వారు మీ దరఖాస్తు తో పాటుగా మీరు ఎగ్జామ్ రాసినటువంటి హాల్ టికెట్ ని జతపరచవలసి ఉంటుంది. అభ్యర్థుల ఎంపిక 27.11.2025 న టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజీ టేకులపల్లి డైట్ , ఖమ్మం నందు జరుగును.కావున దరఖాస్తు దారులందరూ ఉదయం11.00గం.. వరకుతప్పనిసరిగాహాజరుకావలెను.ఇతర వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 9000498046

# పోలి పాడ్యమి అరటి దోప్పలతో దీపాలు

### శివాలయంలో గౌరీ పాడ్యమి శ్రీ రాజరాజేశ్వరిఅమ్మవారికి అభిషేకం

### పోలి స్వర్గం నోము ప్రాశస్త్యం - పోలిస్వర్గం కథ

వైరా నవంబర్ 21 నేటి శుభోదయం: వైరా లోపోలిపాడ్యమి రోజున మహిళలు యువతులు తెల్లవారుజామున లేచి నదిలో స్థానమాచరించి అరటి దోప్పల్లో దీపాలు వెలిగించి నదులు



నీటికొలను చెరువులో పసుపు కుంకుమలతో కలిపి వదిలారు అరటి దోప్పములో దీపములు వెలిగించి నీటిలో వదిలిపెట్టిన ఎడల కార్తీక మాసం అంతా తెల్లవారుజామున నది స్థానం ఆచరించిన ఫలితం దక్కుతుందని దీపములు వెలిగించిన ఫలితములు కలుగునని విశ్వాసం నీటి కెరటాల తాకిడికి నెమ్మది నెమ్మదిగా కదులుతుంటే ఆ సుందర దృశ్యాలు చూసేందుకు ఈ సుందరమైన అపూర్వ అద్భుత సోయగాన్ని చూసేందుకు దేవతలు దివి నుంచి భువికి దిగి వస్తారని ఈ దీవెనలు చూసి ఆకాశంలో నక్షత్రాలు వెలవెల బోతాయంటే అతిశయోక్తి కాదు అతివేలంతా ముచ్చటగా అరటి దోప్పల్లో నీటి అలలపై వదిలిన ఈ దీపపు కాంతులు వారి జీవితంలో



అనుముకున్న చీకట్లను పారదోలి కాంతివంతం మయం చేస్తాయని అత్యంత స్వర్గానికి చేర్చే వెలుగు తీరం గా మారతాయని నమ్మకం అత్యంతభక్తిశ్రద్ధలతోతెల్లవారుజామున4గంటలనుండిఅరటిదొప్పలతో దీపాలు వెలిగించి నదిలో వదిలారు.కార్తీక మాసం అమావాస్య మర్నాడు వచ్చే పాడ్యమి రోజు దీపం వెలిగించి ఆమెలా స్వర్గానికి చేరుకుంటారని భక్తులు విశ్వాసం ఈ నెల రోజులు ఎలాంటినియమంపాటించకపోయినా పోలిపాడ్యం రోజు కనీసం . 30 వత్తులు వెలిగిస్తారు ఇలా చేస్తే నెల రోజులు దీపారాధన చేసిన ఫలితం దక్కుతుంది అని బ్రహ్మశ్రీ శ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి స్త్రీలు కార్తీక మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నోము పోలి స్వర్గం నోము. ప్రాచీనకాలం నుంచి కార్తీకమాసంలో స్త్రీలు అందరిని ప్రభావితం చేసే నోములలో పోలిస్వర్గం నోము ఒకటి. ఆశ్వయుజ అమావాస్య మొదలుకొని కార్తీక అమావాస్య వరకూ ప్రాతః కాలమేలేచి నదీ స్నానం చేసి దీపములను వెలిగించలేనివారు, ఈ పోలి స్వర్గం నాడు తెల్లవారఝామునే లేచి నదిలో స్నానమాచరించి అరటిదొప్పలో దీపములు వెలిగించి వదిలిపెట్టిన యెడల కార్తీకమాసం అంతా తెల్లవారఝామున నదీస్నానమాచరించిన ఫలితము, దీపములు వెలిగించినఫలితములు కలుగుననితెలిపారుపోలిదీపాలను అమావాస్య రోజున కాకుండా, మర్నాడు వచ్చే పాడ్యమి (పోలి పాడ్యమి)రోజున అందరూ వెలిగించారు.స్త్రీలందరూ ఈ రోజున కలసికట్టుగా నదీస్నానం చేసి, నదిఒడ్డునే దీపములను వెలిగించి, నోమును ఆచరించి, బ్రాహ్మణోత్తమునలకు స్వయంపాకములు, దీపదానములు ఇచ్చి ఆశీర్వాదములు పొందారు కార్తికమాసం దీపాలను వెలిగిస్తే బొందితో



స్వర్గానికి చేరుకుంటామా లేదా అన్నది తరువాత మాట. ఆచారాన్ని పాటించాలన్న మనసు ఉన్నప్పుడు, మార్గం దానంతట అదే కనిపిస్తుందని చెప్పడం ఈ కథలోని ఆంతర్యం.పొలమ్మ భక్తికి మెచ్చిన పరమశివుడు ఆమెను పుష్పక విమానంపై స్వర్గమునకు తీసుకువెళ్ళే వృత్తాంతమే శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో గౌరీ నక్తం మార్గశిర మార్గశిర శుద్ధ పాడ్యమి శుక్రవారం దేవాలయంలో పంచామృత లతో అభిషేకం నిర్వహించారు. స్త్రీలు కార్తీక మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే నోము పోలీ స్వర్గం నోము ప్రాచీన



కాలం నుంచి కార్తీక మాసంలో స్త్రీలందరిని ప్రభావితం చేసే నోములలో పోలీ స్వర్గం నోము ఒకటి అని తెలిపారు శివాలయంలోఅభిషేకం అనంతరం అమ్మవారిని భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు

### పోలి పాడ్యమి స్వర్గం నోము ప్రాశస్త్యం

ఓ మారుమూల గ్రామానికి చెందిన రజక స్త్రీకి ఐదుగురు కోడళు ఉండేవాళ్లు. ఆ అయిదుగు కోడళ్లలో చివరిది చిన్నది అయిన కోడలే



పోలమ్మ. చిన్నప్పటి నుంచి కూడా పోలమ్మకు దైవభక్తి ఎక్కువ. పూవులు కోయడం పూజలు చేయడంతోనే ఆమెకి కాలం గడిచిపోయేది. పెళ్లి జరిగేంత వరకూ దైవంతో ఆమె ఏర్పరచుకున్న అనుబంధానికి ఎలాంటి ఆటంకం కలగలేదు. కానీ పెళ్లి అయిన తరువాత ఆమె ఆనందానికి గండి పడింది. పూవులు కోయడానికి పూజలు చేయడానికి అసలు గుడికి వెళ్లడానికి కూడా వీలు లేకుండా పోయింది. అందుకు కారణం ఆమె అత్త.సాధారణంగా ఇంటి కోడలకి దైవభక్తి ఎక్కువగా వుంటే ఎవర్కెనా మెచ్చుకుంటారు. కానీ పోలి విషయంలో అది తారుమార్కెంది. పోలి అత్తకు తాను మహా



భక్తురాలిననే గర్వం ఎక్కువ. కొంతమంది అమ్మలక్కలు కూడా ఆమె వెనకచేరి భజన చేయడం వలన ఆమెలో మరింత అహంకారం పెరిగింది. పోలి కారణంగా తన పేరు కాస్తా పోతుందని భావించి ఆమెను మాత్రం ఇంటి పట్టున వుంచి, మిగతా కోడళ్ళను తీసుకుని గుడికి వెళ్లి వచ్చేది.ఈ నేపథ్యంలో ఒక కార్తీక అమావాస్య రోజున పోలికి ఇంటి పనులు పురమాయించి, ఆమెకి పూజా సామాగ్రి అందుబాటులో లేకుండా చేసి మిగతా కోడళ్లతో అత్త నదీ స్నానానికి వెళ్లింది. పోలి ఏ మాత్రం బాధపడకుండా, బావి దగ్గరే స్నానం చేసి %ా% పత్తి చెట్టు నుంచి పత్తి తీసి వత్తిని చేసింది. చల్ల కవ్వానికి వున్న వెన్నను తీసి దానితో దీపాన్ని వెలిగించి దైవానికి నమస్కరించింది. పోలి భక్తికి మెచ్చిన దైవం ఆమె కోసం పుష్పక విమానం పంపింది.ఊరు జనం చూస్తుండగానే పోలి ఆ విమానం ఎక్కింది. విమానం కొంచెం పైకి లేవగానే అక్కడికి వచ్చిన అత్త, తాను కాకుండా తన కోడలు స్వర్గానికి వెళ్లడానికి వీల్లేదంటూ పోలిని కిందకి లాగడానికి ఆమె కాళ్లు పట్టుకుంది.ఆ వెంటనే మిగతా కోడళ్లు ఒకరి తరువాత ఒకరుగా ఒకరి కాళ్లు ఒకరు పట్టుకుని విమానం నుంచి కిందకి వేలాడసాగారు. అది చూసిన దేవతలు పోలితో వారికి పోలిక లేదంటూ విమానం నుంచి కిందకి పడదోశారు. పోలి మాత్రం బొందితో స్వర్గానికి వెళ్లిపోయింది. అప్పటినుంచి ప్రతి ఏడాది ఆశ్వయుజ అమావాస్య మొదలుకార్తీక అమావాస్య వరకూ ప్రతి నిత్యం బ్రహ్మీ ముహూర్తంలో నిద్రలేచి నదీ స్నానం చేసి దీపం వెలిగించి పోలి కథ చెప్పుకుని అక్షింతలు తలపై వేసుకోవడం ఆనవాయతీగా వస్తోంది. ఈ విధంగా నెల రోజుల పాటు నదీ స్నానం నోము పూర్తయ్యాక కార్తీక అమావాస్య రోజున బ్రాహ్మణుడికి దీపదానం ఇవ్వాల్సి ఉంటుంది.

## వైరా మున్సిపాలిటీలో నిధులు శూన్యం

### అభివృద్ధి అంధకారం - అధికారం లేని అధికారులు..! వైరా మున్సిపాలిటీకి నిధులు కేటాయించాలి !! సిపి(ఐ)ఎం వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం.



వైరా నవంబర్ 21 నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీలో నిధులు శూన్యమని, అభివృద్ధి అంధకారంలో ఉందని, అధికారం లేని



అధికారులు ఉన్నారని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. శుక్రవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని బోడేపూడి కాలని సమస్యలపై పరిశీలన చేయడం జరిగింది. ప్రధానంగా 15 రోజుల నుంచి వీధిలైట్లు వెలగక ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని, కనీసం అధికారులు పట్టించుకోవడం లేదని, వీధిలైట్లు ఇవ్వలన్నా, వెయ్యలన్నా పై అధికారులు నుండి వీధిలైట్లు రావాలని స్థానిక అధికారులు చెబుతున్నారని అన్నారు. వైరా మున్సిపాలిటీలో ఒక ప్రణాళికా బద్ధంగా డ్రైనేజీ వ్యవస్థలు నిర్మాణం చేయకపోవడం వలన ఒక ఏరియా మురికి నీరు మరోక ఏరియాకు రావడం వలన డ్రైనేజీ వ్యవస్థ లేని ఏరియాల్లో నివాసం ఉంటున్న ప్రాంతాలు బురద గుంటలను తలపిస్తున్నాయని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్ ఏరియా హాస్పిటల్ గా అభివృద్ధి చెందినా ఏరియా హాస్పిటల్ కు తగ్గట్టు డాక్టర్లు, సిబ్బంది, డ్రగ్స్ (మందులు), కనీస సౌకర్యాలు లేని పరిస్థితి కనపడుతుందని అన్నారు. వైరా మున్సిపాలిటీ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రత్యేకమైన నిధులను కేటాయించి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, వేల్పుల మైఖేల్, చిత్తోజి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల కోసం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు శీలం నరసింహారావు

### సీఐటీయూ నూతన కన్వీనర్,కో కన్వీనర్ గా మద్దాల ప్రభాకరరావు, దూదిగం బసవయ్య

ఎర్రుపాలెం :: **(నేటి శుభోదయ):** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఎర్రుపాలెం మండల మహాసభ అమరజీవి కామ్రేడ్







సగ్గుర్తి సంజీవరావు నగర్ కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సీఐటీయూ నాయకులు చిత్తరు కిషోర్,గంతల నాగేశ్వరావు,బుజ్జమ్మ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో ముందుగా అమరజీవి కామ్రేడ్ సగ్గుర్తి సంజీవరావు చిత్రపటానికి రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ కేంద్ర బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలన కార్మికులు స్వాతంత్రం పూర్వం నుండి అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్నటువంటి ట్రేడ్ యూనియన్ చట్టలు 29 రకాల కార్మికుల హక్కుల రక్షణ కోసం చేసినటువంటి చట్టాలను రద్దు చేసి పెట్టుబడుదారుల మెప్పు కోసం బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్ లను తయారు చేయడం దుర్మార్గమన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ప్రతి ఘటించలన్నారు ఈ మహాసభ ప్రారంభ సూచికగా ఆశ వర్కర్ యూనియన్ కార్యదర్శి నంద్రు సుధారాణి జెండా విష్కరించారు. అనంతరం ఈ మహాసభలో సిఐటియు మండల కమిటీ ఏకగ్రీవంగా సీఐటీయూ మండల కన్వీనర్ మద్దాల ప్రభాకర్ కో కన్వీనర్ దుదిగం బసవయ్య ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ మహాసభలో సగ్గుర్థి వెంకట కృష్ణ, నక్క పుల్లయ్య,దుదిగం శ్రీను,సిఐటియు వివిధ అనుబంధ రంగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## వైరా నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన

### విజయవంతం చేయాలి ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్



వైరా నవంబర్ 21 నేటి శుభోదయ: వైరా శనివారం నాడు శనివారం నాడునియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల తో నూతనంగా నిర్మాణం చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తున్నారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు



ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో బహిరంగ సభస్థలి ఏర్పాట్లును ఆయన పరిశీలించారు దాంతోపాటు నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారుఎమ్మెల్యే రాందాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రముఖ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు డిప్యూటీ సీఎం సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు కళాశాలలు నుండి పదివేల మంది విద్యార్థులు విద్యార్థినిలు,విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ జిల్లా నాయకులు బొర్ర రాజశేఖర్ కట్ల రంగారావు వెంకట నర్సిరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు,ఇండ్లస్థలాలు ఇవ్వాలి

### జర్నలిస్టులపై దాడులకు రక్షణ చట్టం తేవాలి:టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు తీరిపోయి ఏడాదిన్నర గడుస్తున్నా ఇంకా స్టిక్కర్లతో కొనసాగిస్తున్నారని వాటి స్థానంలో కొత్త కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)ప్రతినిధులు కోరారు.రాష్ట్ర,జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు వేసి వెంటనే కొత్తవి జారీ చేయాలని డిమాండ్ చేశారు.టీడబ్ల్యూజేఎఫ్ హడ్ హక్ కమిటీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిజామాబాద్ కలెక్టరేట్లో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ..జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో,మండలాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.నిత్యం ఒత్తిడితో విధులు నిర్వర్తించే జర్నలిస్టులకు ఎలాంటి కొర్రీలు లేకుండా ప్రయివేటు,కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వాస్తవాలు వెగులులోకి తెస్తున్న జర్నలిస్టులపై ఈ మధ్య కాలంలో దాడులు పెరుగుతున్నాయని..అక్రమ కేసులు పరిపాటిగా మారాయని వాటిని నివారించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలోటీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు రాంచందర్,ఎం.భాస్కర్,కె.వెంకటేశ్, ఎం.మధు,ఏ.అనిత, పరమేశ్వర్, రాజు,ప్రవీణ్ పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

### రావి చెట్టుకు మాతృ వ్రక్షంగా నామకరణం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి .....



నేరెడ్ మెట్, నవంబర్ 21(**నేటి శుభోదయ**): మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్ – ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కలిసి నిర్వహించిన మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి కళాశాల ప్రాంగణంలోని రావి చెట్టును మాతృ వృక్షంగా నామకరణం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో యువత కీలకపాత్ర పోషించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటి సంరక్షణలో కూడా విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక మొక్కను బాధ్యతగా పెంచుకోవాలని, పర్యావరణ సమతుల్యం కాపాడడంలో యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ – ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అనూష జైన్, సీనియర్ మేనేజర్ గగ్లాని మిథిలేష్ పాల్గొన్నారు. సంస్థకు చెందిన వందమంది వాలంటీర్లు తమ జీతం నుండి కొంత భాగాన్ని విరాళంగా అందించి, కళాశాల విద్యార్థులతో కలిసి వందలాది మొక్కలను నాటడం విశేషం. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మా రెడ్డి పచ్చదనం విస్తరణ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. అటవీశాఖ సిబ్బంది, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఈ డ్రైవ్ విశేష స్పందనను రాబట్టింది. మొక్కల నాటకం అనంతరం హెచ్ – ఆర్ బ్లాక్ ప్రతినిధులు ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మరియు సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మా రెడ్డికి జ్ఞాపికలను అందజేశారు. వందలాది మొక్కలు నాటడంతో కళాశాల ప్రాంగణం పచ్చదనంతో నిండి సుందరంగా మారింది. కార్యక్రమం ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది.

## మాజీ కేంద్రమంత్రి కావూరితో విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ భేటీ



విజయవాడ, నవంబర్ 21 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావును ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం పోరంకిలోని కావూరి నివాసానికి వెళ్లిన యార్లగడ్డ కుశల ప్రశ్నల అనంతరం కావూరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్తమాన రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను యార్లగడ్డ వివరించారు. తన శ్రేయోభిలాషి, మార్గదర్శకులు అయిన కావూరి సాంబశివరావుని కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్న ఎమ్మెల్యే వెంకట్రావ్ నిండు నూరేళ్లు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలోనే చిన్న చిన్న శాస్త్ర చికిత్సల ద్వారా నయం చేయొచ్చు

### యశోద హాస్పిటల్ వైద్యులు డా.రూపమ్ బర్గోహైన్ వెల్లడి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21 (నేటి శుభోదయ): పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలో మందుల ద్వారా నయం చేయవచ్చని వ్యాధి ముదిరితే డీప్ బ్రెయిన్ స్టిములేషన్ అనే శస్త్ర చికిత్స ద్వారా నియంత్రించవచ్చని యశోద ఆసుపత్రి వైద్యులు డా.రూపమ్ బర్గోహైన్ తెలిపారు.శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ డిబిఎస్ ద్వారా రోగుల జీవితం మెరుగు పడుతుందన్నారు.పార్కిన్సన్ వ్యాధి అనేది ఒక ప్రగతిశీల మెదడు వ్యాధి అని ఇది లక్షలాది మందిని ప్రభావితం చేస్తుందన్నారు.భారతదేశంలో పార్కిన్సన్ వ్యాధి యొక్క వ్యాప్తి ప్రతి లక్ష జనాభాకు15 నుండి 43 కేసుల మధ్య ఉంటుందని అంచనా వేశారు.జీవన దీర్ఘత్వం పెరుగుతుండడంతో పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.డిబిఎస్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు,మధుమేహం లాంటి వ్యాధులను అరికట్ట వచ్చాన్నారు.డిబిఎస్ మెదడులో రెండు వైపులా చికిత్స చేయగలదని,ఇది రెండు అవయవాలపై ప్రభావం చూపే రోగులకు లాభదాయాకమన్నారు.ఈ సమావేశంలో వైద్యులు ప్రసాద్,రుక్మిణి లు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో హరిత రాతబారుల, రక్షకుల పాత్రే కీలకం

### పెదపారుపూడి ఎంపిడిఓ విమాదేవి



పెదపారుపూడి, నవంబర్ 21 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ) గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం లో హరిత రాయబారులు మరియు హరిత రక్షకుల పాత్ర కీలకం అని.. చేసే పనిలో మరింతనాణ్యత కు శిక్షణ అనేది క దోహదం చేస్తుందని పెదపారుపూడి ఎంపీడీఓ జె విమాదేవి పేర్కొన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ క్రింద మండలంలో అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డ్ లు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు థీమ్ 5 క్లీన్ - గ్రీన్ విలేజ్ అంశం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి గ్రీన్ అంబాసిడర్లు గ్రీన్ గార్డులు చేస్తున్న కృషి అనిర్వచనీయమని అన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..తొలత మండలంలో పరిశుభ్ర గ్రామంగా అవార్డు అందుకున్న జమీ దింటకుర్రు గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు గ్రీన్ గార్డులతో మూడు టీములు ఏర్పాటు చేసి.. ఇంటింటికి తిరిగి చెత్త విభజన,



సేకరణ జరుగుతున్న విధానం ను పరిశీలించడం జరిగిందని.. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను సందర్శించి...అక్కడ జరిగే చెత్త నిర్వహణ విధానం పై వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జమీ దింటకుర్రు పంచాయతీ జిల్లాలో ఉత్తమ పరిశుభ్ర గ్రామ పంచాయతీ అవార్డు పొందడంలో కృషి చేసిన గ్రామ సర్పంచ్ పునుకొల్లు శివరామ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నక్కా కృష్ణ వేణి, గ్రీన్ అంబాసిడర్ మెండెం ఝాన్సీ రాణి, గ్రీన్ గార్డు గుళ్లపూడి అనురాధ లను దుశ్శాలువలతో సత్కరించినట్లు తెలిపారు.తిరిగి మండల పరిషత్ కార్యాలయం లో మౌఖికంగా.. దృశ్య శ్రవణ రూపాలలో శిక్షణ నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీఓ పేర్కొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు డిబార్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: నవంబర్ 21(నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ-సీబీ సీఎస్ - ఒకటవ, మూడవ, ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్),రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ (2021, 2022,2023, 2024, 2025 బ్యాచ్‌ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి. రెండవ రోజు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్రశేఖర్ పలు సెంటర్లను పరిశీలించారు. ఉదయం జరిగిన పరీక్షలకు1270 మంది విద్యార్థులు ఉండగా 1168 మంది విద్యార్థులు హాజరు అయ్యారు101 మంది విద్యార్థులు గైరాజరయ్యారు.మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు4861మంది విద్యార్థులు ఉండగా 4693 మంది విద్యార్థులు హాజరు కాగా165 మంది విద్యార్థులు గైరాజరయ్యారు.ఉదయం మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో కాపీయింగ్ కు పాల్పడిన నలుగురు విద్యార్థులను డిబార్(సిఎస్ఐ డిగ్రీ కాలేజీలో ఇద్దరు,గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఒక్కరు,మంజీరా డిగ్రీ కాలేజ్ లో ఒకరు)చేసినారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

## క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక ఎన్సిసి




ఖమ్మం క్రైం, నేటి శుభోదయ ::: పౌరుల్లో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి పెంపొందించడంలో (ఎన్సీసీ) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కృషి ప్రశంసనీయమని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. భారతదేశంలో 77 వ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా 32 మంది ఎన్సీసీ విద్యార్థులకు ఏ గ్రేడ్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ నిర్మాణంలో క్యాడెట్లలో నిస్వార్థ సేవ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ఎన్సీసీ ముఖ్యం లక్ష్యం మని అన్నారు. ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు, ఈ యువ బృందాలు ఆపన్న హస్తం అందించాయని, కొవిడ్-19 లాంటి సహాయక చర్యలలో ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విశ్వసనీయతకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, నవంబర్ 21 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) గన్నవరం నియోజకవర్గంలోని మూడు మండలాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సిందేనని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజనపై కసరత్తు చేస్తున్న మంత్రుల కమిటీ శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావును తుది నిర్ణయం చెప్పాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ఎన్టీఆర్ జిల్లాలోనే ఉందని మిగిలిన మూడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని తాను ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు కమిటీకి తెలిపారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయని, అదేవిధంగా భౌగోళికంగా చూస్తే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు ఈ మూడు మండలాలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కు దూరంగా ఉండటంతో పాటు విజయవాడకు దగ్గరగా ఉన్నాయని, రాకపోకలకు సాగించేందుకు ఈ మూడు మండలాల ప్రజలకు విజయవాడ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం గన్నవరంలో ఉండటంతో గన్నవరం మండలాన్ని తప్పనిసరిగా ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సి ఉంటుందని, మిగిలిన రెండు మండలాలను కూడా ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే అన్ని రకాలుగా ప్రజలకు, అధికారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. ఇదే అంశంపై తాను గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో ప్రత్యేక బృందంతో సర్వే చేయించి ప్రజల అభిప్రాయాలను సేకరించగా మెజార్టీ ప్రజలు ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని కోరడంతో ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు యార్లగడ్డ కమిటీకి స్పష్టం చేసారు. ఈ అంశంపై పునరాలోచనకు తావు లేదని నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందేనని మంత్రుల కమిటీ ని యార్లగడ్డ డిమాండ్ చేసారు. ఇది ఇలా ఉండగా ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణా జిల్లాలో ఉన్నందున కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరును, ప్రకాశం బ్యారేజీ( కృష్ణా బ్యారేజి ) ఉన్నందున ఎన్టీఆర్ జిల్లాను కృష్ణా జిల్లాగా పేర్లను మార్పు చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ శాసనసభ కమిటీకి సూచించారు.

## 500 రూపాయల కొట్టు, 35 లక్షల రూపాయల ప్లాట్ పట్టు

### లక్కీ డ్రాప్ పేరుతో మోసం చేస్తున్న నిర్వాహకుడు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన వన్ టౌన్ సిఐ కరుణాకర్



ఖమ్మం క్రైం, నేటి శుభోదయ ::: లక్కీ డ్రా లో మీ అదృష్టాన్ని పరిశీలించుకోండి. 500 రూపాయలు కట్టండి 30 లక్షల రూపాయల విలువ చేసే ప్లాట్ కొట్టండి. అంటూ మోసపూరిత మాటలతో తప్పుడు ప్రచారం చేస్తూన్న వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్తంభానినగర్ లో రెడ్డి బోయిన నిలయం ఫ్లాట్ నంబర్-102 లో నివాసం ఉంటున్న ఆలస్యం వినయ్ కుమార్ కొంతకాలంగా లక్కీ డ్రా లో ఐదు వందల రూపాయలకే ముప్పై లక్షల ప్లాటు అంటూ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని తెలిపారు. స్థానికుల ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించగా శుక్రవారం ఎస్ఐ మౌలానా నేతృత్వంలో సిబ్బంది వినయ్ ఇంటిపై దాడులు చేసి అతడిని అదుపులో తీసుకున్నమన్నారు. అతని విచారించగా విస్తుబోయే విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అతని తల్లి ఆలస్యం నాగమణి పేరు మీద చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన చింతల అనూష పేరున ఉన్న 563-24 స్క్వేర్ యాడ్స్ స్థలాన్ని వినయ్ కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ (డి.నెం:4990/2024) చేయించాడు. వాస్తవానికి ఆ స్థలం విలువ అంత లేకపోయిన ఐకేఫ్ హోమ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంక్ నుండి తాకట్టు కింద లోన్ తీసుకుని ఆ స్థలాన్ని 20 లక్షల రూపాయలకు కొన్నట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేయించాడని సిఐ తెలిపారు. కానీ వాస్తవానికి ఆస్థలం అమ్మిన చింతల అనూషకి 7 లక్షల మాత్రమే వినయ్ చెల్లించాడని తెలిపారు. కొన్న స్థలంలో నాలుగు గదుల రేకుల షెడ్డు వేశాడన్నారు. ఈ స్థలానికి డిమాండ్ ఉందని ప్రజలను నమ్మించి పెద్ద మొత్తంలో వసూలు చేద్దామని పథకం వేశాడని చెప్పారు. పథకం ప్రకారం అక్టోబర్ నెలలో 50 పుస్తకాలు ముద్రించి 2026 సంక్రాంతి రోజు మెగా బంపర్ ఆఫర్ లక్కీ డ్రా 500 రూపాయలకే 563 గజాల స్థలము తూర్పు ఫేసింగ్ గల ఓపెన్ ఫ్లాటు (సుమారు 30 లక్షలు విలువ)" అంటూ ప్రచారం చేశాడు. ఎటువంటి అనుమతులు లేకుండా లాటరీ స్కీం కి సంబంధించిన బుక్స్ ప్రింట్ వేయించి ఒక్కొక్క రిసిప్ట్ కి 500 రూపాయలు తీసుకుంటూ లాటరీలో గెలిస్తే ల్యాండ్ వస్తుంది అని చెప్పి ప్రజలను నమ్మించేందుకు లక్కీ డ్రా పుస్తకాలను ప్రింట్ వేయించాడని తెలిపారు. ఒక్కొక్క పుస్తకంలో 100 పేజీల చొప్పున మొత్తం 50 పుస్తకాలు కలిపి 5000 పేజీలు అవుతాయని, ఒక్కొక్క పేజీ కి 500 రూపాయలు చొప్పున 5000 పేజీలకి 25 లక్షల రూపాయలు వస్తాయని పథకం వేశాడు. దీన్ని అమలు చేయడానికి, ప్రచారం, టోకెన్లను విక్రయించేందుకు 13 మంది ఏజెంట్లు నియమించుకున్నాడు. వారికి ఒకొక్క టోకెన్ కట్టిస్తే 50 రూపాయలు కమిషన్ ఇచ్చే విధంగా ఒప్పందం కుర్చుకుని వారికి 23 లక్కీ డ్రా పుస్తకాలు ఇచ్చి మిగిలిన పుస్తకాలని వినయ్ కుమార్ తన వద్ద ఉంచుకున్నాడన్నారు. వినయ్ ఇప్పటివరకు 533 మందికి టోకెన్లను అమ్మి 2,66,500/- పొందినట్లు సీఐ తెలిపారు. నిందితుడి నుంచి 27 లక్కీ డ్రా పుస్తకాలు, 533 రిసిప్టులు, మొబైల్ ను స్వాధీనం చేసుకొని నిందితుడు వినయ్ తో పాటు ఏజెంట్లుగా వ్యవహరించిన 13 మందిపై కేసులు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ తరలించినట్లు సిఐ కరుణాకర్ పేర్కొన్నారు.

#### మోసపూరిత మాటలు నమ్మవద్దు

ఇటువంటి వారి మోసపూరిత మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని సీఐ కరుణాకర్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా లు స్కీం లో పేరుతో ఎవరైనా మోసం చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో కానీ డయల్-100 నంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

#### అదుపులోకి తీసుకున్న వారి వివరాలు..

ఆలస్యం వినయ్ కుమార్ అలియాస్ వినయ్, వి.వెంకటాయపాలెం, రఘునాధపాలెం మండలం, ఖమ్మం.

ఎం. వీరభద్రం, కైకొండాయిగూడెం. అర్బన్ మండలం, నజీర్ పాషా, ముదిగొండ. టీ సందీప్, చర్చి కాంపౌండ్, ఖమ్మం. పి. సాయితేజ యూపిహెచ్ కాలని, ఖానాపురం హవేలీ, ఖమ్మం. ఓరుగంటి రాము, ఇండ్ల రాజా తనికెళ్ళ, కొనిజర్ల మండలం. కె. కోటేశ్వరరావు, వెంకటాపురం, ముదిగొండ. బత్తుల వీరబాబు, తుమ్మలపల్లి, కొనిజర్ల మండలం. సైదాచారి, వైరా, టి. దేవా మంగాపురం తండా, నేలకొండపల్లి మండలం, ఎం.శ్రీను, అల్లిపురం, ఖమ్మం, పంది వెంకన్న, వెంకటేష్ అలియాస్ వెంకీ స్వామి నాయుడుపేట, ఖమ్మం రూరల్ మండలం కు చెందినవారు ఉన్నారు.

## రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ నవంబర్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) లింగవరం గ్రామంలోని ఆర్.ఎస్.కె వద్ద జరుగుతున్న ప్యాడి ప్రొక్యూర్మెంట్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిశీలించారు .శుక్రవారం గుడివాడ మండలం లింగవరం లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా వెనిగండ్ల రాము అడిగి తెలుసుకున్నారు. రైతులు సంచులు మరియు ట్రాన్స్పోర్ట్ వెహికల్ కొరత ఉందని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకోవడం జరిగిందన్నారు. అధికారులు ఎమ్మార్వో కిరణ్ గుడివాడ ఆర్డీవో శ్రీనివాస్ తో మాట్లాడి ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ రోజు అందుబాటులో ఉండాలని ఈ సమయంలో రైతులకు అధికారులు సహకరించాలని ఆదేశించారు.రైతుల కోసం ఈ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రైతులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఆర్ఎస్కే నుంచి మిల్లులకు దాన్యం చేరిన 24 గంటల్లోపే రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే రైతులు తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే చర్యలు చేపడతానని రైతులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జనసేన పార్టీ గుడివాడ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ రూరల్ పార్టీ ప్రెసిడెంట్ వాసే మురళి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చిరంజీవి రెడ్డి, గోపాల స్వామి, మార్క్ రాజ్, కాటూరి ఏసుపాదం, తారక రామారావు, కలపాల మాణిక్యాలరావు, రవికుమార్, జగన్, బోనం నరేష్, సూర్య మోహనరావు, కోటయ్య, అగ్రికల్చర్ ఏడి, ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ చింతూరు వారు శుక్రవారం ఏ జీ హెచ్ ఎస్ నరసింగపేట పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు....



కూనవరం: నవంబర్21: (నేటి శుభోదయం) : కూనవరం మండలంలోని ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ చింతూరు వారు శుక్రవారం ఏ జీ హెచ్ ఎస్ నరసింగపేట పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.



ఈ పర్యటన సందర్భంగా పాఠశాలలో మొత్తం 20 మంది సిబ్బందిలో 15 మంది హాజరు కాగా, 325 మంది విద్యార్థుల్లో 301 మంది హాజరు ఉన్నట్లు ఆయన పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించిన సర్, రిజిస్టర్లు, తరగతి గదులు, వంటశాల, స్టోర్ రూమ్, టాయిలెట్ బ్లాక్ పారిశుధ్యం మరియు సిక్ రూమ్‌ను పరిశీలించారు.విద్యార్థులకు ఇవ్వబడుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, విద్యా





ప్రమాణాలపై వివరాలు తీసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో శుభ్రత, పరిశుభ్ర పారిశుధ్య వాతావరణం, హైజీన్ మరింత మెరుగుపరచాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.పాఠశాలలో ఆర్ ఓ యంత్రం పనిచేయక పోవడంతో, విద్యార్థులకు మరిగించి త్రాగు నీరు అందించాలని నిర్దేశించారు. సిక్ రూమ్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా మరియు అవసరమైన సదుపాయాలతో ఉంచాలని సూచించారు. విద్యార్థుల శ్రేయస్సు, శుభ్రత, పోషణ, చదువు ప్రమాణాలు పట్ల అధికారులు ఎల్లప్పుడూ కృషి చేయాలని ప్రాజెక్ట్ అధికారి హితవు పలికారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం

### ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చిన అడిషనల్ కలెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పాత పద్ధతిలో ఇండ్ల స్థలాలు వచ్చే అవకాశం లేనందున ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు రూపొందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో గత ప్రభుత్వం స్థలం కేటాయించిందని గుర్తు చేస్తూ కొత్త నిబంధనలతో జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు హైదరాబాద్ లోని నిమ్స్ మినహా ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు



గౌరవించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త నిబంధనలు రూపొందిస్తున్నందున వాటిని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కాంట్రిబ్యూషన్ కూడా ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నరగా పాత అక్రిడిటేషన్లకే స్టిక్కర్లు వేసి కొనసాగిస్తున్నారని దీంతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా అక్రిడిటేషన్ల కమిటీలు ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్తగా అక్రిడిటేషన్లను అందించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పోలీసు, రెవెన్యూ, సమాచార, జీఏడి శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని కోరారు. కార్మిక శాఖలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సాతుపాటి రామయ్య, బోయినపల్లి అంజయ్య, నాయకులు కందికొండ శ్రీనివాస్, చేబ్రోలు నారాయణ, కె.శ్రీనివాస్, ఋషి, షరీఫ్, మందా సత్యానందం పాల్గొన్నారు.

## ఉత్తమ పరిశుభ్ర గ్రామపంచాయతీ అవార్డు పొందడం అభినందనీయం

### ఎంపిడిఓ విమాదేవి, డిప్యూటీ ఎంపిడిఓ వంగా శ్రీనివాస్



పెదపారుపూడి, నవంబర్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలం జమీదింటకుర్రు ఉత్తమ పరిశుభ్ర గ్రామ పంచాయతీ అవార్డు పొందడంలో కృషి చేసిన గ్రామ సర్పంచ్ పునుకొల్లు శివరామ ప్రసాద్ అభినందనీయుడని పెదపారుపూడి ఎంపిడిఓ విమాదేవి, డిప్యూటీ ఎంపిడిఓ వంగా శ్రీనివాస్ లు అభినందించారు. అలాగే సర్పంచ్ శివరామకృష్ణప్రసాద్ తో పాటు పంచాయతీ కార్యదర్శి నక్కా కృష్ణ వేణి, గ్రీన్ అంబాసిడర్ మెండెం ఝాన్సీ రాణి, గ్రీన్ గార్డు గుళ్లపూడి అనురాధ లను దుశ్శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా పునుకొల్లు శివరామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల సహకారంతో సిబ్బంది కూడా సహకరించడం వలనే ఉత్తమ పరిశుభ్ర గ్రామ పంచాయతీ అవార్డు పొందడం జరిగిందన్నారు.గత నెలలో జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందన్నారు.





# సంక్షేమం,పేదల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది

### కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలోనే కాదు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా పేదల సంక్షేమం,అభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.మోపాల్ మండలం కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను రాష్ట్ర మత్స్యశాఖ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“గంగపుత్రుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం 100% సబ్సిడీపై చేప పిల్లలను అందిస్తోంది.చెరువులను శుభ్రంగా ఉంచడం,కాలుష్యం లేకుండా సంరక్షించడం గంగపుత్రుల కీలక బాధ్యత” అని సూచించారు.చెరువుల్లో పెంచిన చేపలను మార్కెట్‌లో అమ్ముకోవడం ద్వారా గంగపుత్రులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు.అలాగే సంవత్సరానికి మూడు సార్లు గంగపుత్రులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి,వారికి లైసెన్సులు జారీ చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.




### “”“బీసీల రిజర్వేషన్లపై స్పష్టం”“

“కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చింది.అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీలకు వ్యతిరేక దృక్పథంతో వ్యవహరిస్తోంది”అని మండిపడ్డారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చి పోటీలో దింపుతామని స్పష్టం చేశారు.

### మహిళల సంక్షేమయికాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత రేషన్ బియ్యం,ఉచిత రేషన్ కార్డ్,ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరా శక్తి క్యాంటీన్లు వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

### “”బీజేపీ-బీఆర్ఎస్ ఒకటే: భూపతిరెడ్డి”“

“బీజేపీ-బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ఒకటయ్యాయి.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు కలిసి ప్రచారం చేశాయి.కానీ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడి అభ్యర్థిని గెలిపించారు” అని చెప్పారు.

### “కులాస్‌పూర్ చెరువుకు టూరిజం రూపకల్పన”

కులాస్‌పూర్ చెరువును పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.చెరువులో దిగేందుకు మెట్లు,గట్టు పక్కన ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి,మండల తహసీల్దార్,మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాల సందడి ముగింపు

### ముఖ్య అతిథి డాక్టర్ వేదంతం రఘురాం కమిటీ చైర్మన్ డాక్టర్ మున్నం చిన్న సుబ్బిరెడ్డి. గ్రంథాలయ అధికారులు డాక్టర్ మోర్ల డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో.



బాపట్ల (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 20:: బాపట్ల పట్టణ కేంద్రంలో గ్రంథాలయం శాఖ పిట్టలవానిపాలెం నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి జరిగిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు గ్రంథాలయ



అధికారి డాక్టర్ మోర్ల డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ మున్నాం చిన్న సుబ్బారెడ్డి అధ్యక్షతన ముగింపు వేడుకలు కు ముఖ్య అతిథిలూగా హాజరైన డాక్టర్ వేదాంతం రఘురాం, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పి ఏసు పాదం, తెలుగు ఉపాధ్యాయులు,జె.సి. శ్రీనివాస్ నాయక్, సోషల్ ఉపాధ్యాయులు, ఎన్. ఆదయ్య, ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు. పి శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మరియు పిట్టలవానిపాలెం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు హాజరై విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రవీంద్రనాథ్ ఠాగూర్, శ్రీమతి ఇందిరాగాంధీ ఏ విధంగా ఉపయోగించుకున్నారు దానివల్ల



ఉపయోగాలు ఎలా పొందారు , గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న గాడిచర్ల హరి సర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణయ్య, పోతూరి నాగభూషణం, ఎస్సార్ రంగనాథన్ గురించి వివరించారు. ప్రతి ఆదివారం గ్రంథాలయాలు ఉపయోగించుకోవాలని స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాలు కీలకమైన పాత్ర వహించాయని తెలియజేశారు. చదువును ఎవరు దొంగిలించలేరని చదువు ఉన్నత స్థానానికి తీసుకెళ్తుందని తెలియజేశారు. ప్రముఖుల ప్రసంగాలు అయిన తర్వాత ఈ వారం రోజుల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాల అభివృద్ధి కమిటీ సెక్రెటరీ ఎస్. నాగ మల్లికార్జున రావు, గ్రంథాల అభివృద్ధి కమిటీ సభ్యులు అక్కల సుబ్బారెడ్డి, గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అందరికీ స్వీట్స్ పంచడమైనది.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు



వికారాబాద్, నవంబర్ 21:నేటి శుభోదయ ప్రతినిధి :రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం దారూర్ మండలంలో చేవెళ్ల సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన కేరెల్లి గ్రామానికి చెందిన బేగరి జయసుధ, కొండాపూర్ కుర్దుకు చెందిన యశ్వంత్ రెడ్డి, దారూర్ కు చెందిన



బేగరీ నాగలక్ష్మి, చెంగోల్ నందిని లకు సభాపతి స్వయాన వారి ఇళ్ల వద్దకు వెళ్లి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ... పండుగలకు, మన ఇళ్ళలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇంటి ఆడబిడ్డకు చీర పెట్టడం మన ఆచారమున్నారు. రాష్ట్ర మహిళలందరికి అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇందిరమ్మ చీరలను పెడుతున్నారని ఆయన తెలిపారు. గత



ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని, ఇంటి ఆడబిడ్డకు ఇచ్చే చీరలలో కూడా కక్కుర్తితో అవకతవకలకు పాల్పడి పనికిరాని చీరలను ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాకుండా కట్టుకునేవి, మంచి నాణ్యమైన చీరలనే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో



మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అందుకే అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటివి మహిళలకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20




వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేస్తున్నారని సభాపతి పేర్కొన్నారు. మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడంతో పాటుగా పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా మాఫీ అమలు అవుతుందని ఆయన అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని, అందరూ కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నారని ఆయన తెలిపారు. పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వ అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద వేయడం వలన నెలకు 6 వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో %శ్రీ% నర్సింలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# నైట్ డ్యూటీ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి

ఎం.సుధాకర్,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): కేజీబీవీల్లో పనిచేస్తున్న అకౌంటెంట్లకు,వర్కర్లకు నైట్ డ్యూటీలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా డీఈవో రాజుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ అకౌంటెంట్లకు నైట్ డ్యూటీలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కేజీబీవీలు విజయవంతంగా నడవడంలో టీచింగ్ సిబ్బందితోపాటు అంతకన్నా ఎక్కువ నాన్ టీచింగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.టీచింగ్ సిబ్బందితో పోలిస్తే నాన్ టీచింగ్,వర్కర్లకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయన్నారు.కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు.హెచ్ఎంఎస్ విధానంతో అకౌంటెంట్లు పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు.కేర్ టేకర్లను నియమించాలనీ, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే,వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోగా,అదనంగా నైట్ డ్యూటీలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం వారిని మరింత ఆందోళనకు గురిచేసిందన్నారు.అకౌంటెంట్లకు ఫైనాన్షియల్ సంబంధమైన విధులు ఉంటాయనీ,అకాడమిక్ బాధ్యతలు టీచింగ్ సిబ్బంది చూస్తారన్నారు.అకౌంటెంట్లకు విద్యార్థులతో ప్రత్యక్ష అనుబంధం పెద్దగా ఉండదనీ, అయినప్పటికీ వారికి నైట్ డ్యూటీ కేటాయించడం ఏ విధంగానూ ఉపయోగకరం కాదన్నారు.అందువల్ల అకౌంటెంట్లకు నైట్ డ్యూటీలు చేయాలని ఇచ్చిన ఉత్తర్వును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇప్పటికే తీవ్ర పనిభారాన్ని మోస్తున్న వర్కర్లకు కూడా నైట్ డ్యూటీలు వేయడం అన్యాయమన్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్ల పోస్టులు లేకపోవడంతో,ఉన్న వర్కర్లకే పనిభారం పెరిగి మానసిక,శారీరక అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.పనికి తగ్గ వేతనం కూడా అందడం లేదన్నారు.వారికి ఓదార్పు లేకపోగా,నైట్ డ్యూటీలు చేయమనడం బాధాకరమన్నారు. అకౌంటెంట్లకు,వర్కర్లు నైట్ డ్యూటీ చేయాలన్న ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్,పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు సురేష్,కేజీబీవీ అకౌంటెంట్లు శశికళ,మమత, రజియా,స్వరూప,హిమవర్ష, భవాని,నవనీత,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి నింపేలా శతాబ్ది సభ : బాగం

## ఖమ్మంలో సిపిఐ ప్రదర్శన



ఖమ్మం, నేటి శుభోదయ ::: వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో అనేక పోరాట విజయాలను సాధించామని ఆ విజయాలను, పోరాట ఘట్టాలను -నేటి తరానికి తెలియజేస్తూ స్ఫూర్తి నింపేలా శతాబ్ది ఉత్సవ ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆయన అన్నారు. గద్వాల్లో బయలుదేరిన -జాతా ఖమ్మంలోకి ప్రవేశించిన సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ప్రకాష్నగర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు. ఖమ్మం పుర - వీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన పాత బస్టాండ్కు చేరుకున్న తర్వాత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ రాజ్యసభ-సభ్యులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళులర్పించగా పార్టీ పతాకాన్ని -బాలనర్సింహా ఆవిష్కరించారు.





ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక ప్రత్యేకత ఉందని -నాటి సాయుధ పోరాటం నుంచి మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలు, త్యాగాలు -అసామాన్యమైనవన్నారు. భారతదేశంలో ఎక్కడలేనివిధంగా సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో భూ పోరాటాలు జరిగాయని వేలాది మందిని జైళ్లలో బంధించిన భూ పోరాటాలను నడిపిన చరిత్ర ఖమ్మంజిల్లా సిపిఐ సొంతమన్నారు. ఒక పక్క ప్రజల హక్కుల కోసం పోరాడుతూనే మరో పక్క జిల్లా అభివృద్ధి కోసం, జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాల కోసం పోరాడామని ఆయన తెలిపారు. డిసెంబర్ 26న జరిగే సభకు లక్షలాది -మంది హాజరు కానున్నారని ఈ చారిత్రిక సభ ఖమ్మం జిల్లా రాజకీయాలలో చిరస్థాయిగా నిలిచిపోనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ -సలాం, బిజి క్లెమెంట్, కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యనాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, శింగు నర్సింహారావు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, -ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్

## సినీ నటుడు బ్రహ్మాజీ, దర్శకుడు వేముగంటి

## ఖమ్మంలో వనజీవి రామయ్య సినిమా షూటింగ్ ప్రారంభం



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: చెట్లే సమస్త జీవకోటి మనుగడకు ప్రాణాధారంగా తలచి, తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవి రామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి, నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఇల్లెందురోడ్డులో గల నేచర్ వ్యాలీ వెంచర్లో వనజీవి రామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిధిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి, నటుడు బ్రహ్మాజీలు మాట్లాడారు.





కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుబావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆధర్మాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రకృత పరిరక్షణ ఫిల్మ్ ఈ బాధ్యతను తీసుకుందన్నారు. ఇన్నాళ్లు చేసిన క్యారెక్టర్లు అన్నింటికీ చిన్నంగా ప్రస్తుతం వనజీవిరామయ్య పాత్ర ఉటుందని నటుడు బ్రహ్మజీ పేర్కొన్నారు. సొసైటీకి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ఏమీ ఆశించకుండా స్టోరీ వినగానే ఉచితంగా గొప్పవ్యక్తి జీవిత వ్యక్తి పాత్రను సినిమాగా చేసేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాను





ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లేలా తీస్తున్నట్లు డైరెక్టర్ వేముగంటి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వనజీవి రామయ్య సతీమణి పాత్రలో చేసే మహిళా నటి నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ, నిర్మాతలు చంద్రశేఖర్, రమణ, మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్, గేయ రచయిత గుణాయాది, సరిపూడి సతీష్, మట్టా సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

## అట్టహాసంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 47వ మహాసభలు

## జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రాజు,ప్రవీణ్




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం గ్రామం వద్ద గల జీవీఆర్ ఫంక్షన్ హాల్లో యర్రా శ్రీకాంత్,నర్రా రమేష్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ 47 వ మహాసభలు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్



లో ఉన్న సుమారు పదివేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఏర్పడ్డాక విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని,కేసీఆర్ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు అనేక కుట్రలు పన్నాడని విమర్శించారు.పదేళ్ల పాలన పేపర్ లీకేజీలతోనే నడిచిందన్నారు. అనేక హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ తరహాలోనే పాలన కొనసాగిస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని, ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగం పట్ల శ్రద్ధ కనబరచాలని హెచ్చరించారు.తెలంగాణలో యూనివర్సిటీ, పీజీ,బీపీడీ కాలేజీలకు అనుబంధంగా గర్ల్స్ హాస్టల్స్ను నిర్మించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని,రాష్ట్రంలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని,క్యాంపస్ లల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఖమ్మం రూరల్ మండలంలోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని,ఖమ్మం నగర కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్,ఉమెన్స్ జూనియర్ కళాశాలకు అదనపు గదులు నిర్మించాలని,వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని,రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పీఈటీ,పీడీ పోస్టులను స్పెషల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,యూనివర్సిటీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని,కేజీబీవీలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పని భారం తగ్గించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, విద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతాన్ని అరికట్టి,విద్యార్థినీలపై అత్యాచారాలను నియంత్రించాలని, యూనివర్సిటీలలోని పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు ఇవ్వాలని ఈ మహాసభ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలపై గత 55 ఏళ్లుగా దేశవ్యాప్తంగా నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు.విద్యార్థులు విరివిగా ఎస్ఎఫ్ఐ లో చేరి విద్యారంగా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా 27 మందితో కూడిన జిల్లా కమిటీని,తొమ్మిది మందితో కూడిన ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా వంకాయల రాజు,తుడుం ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు బండి రమేష్,పద్మ,యర్రా శ్రీనివాసరావు, కొమ్ము శ్రీను,ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీన్,బొడ్డు మధు,నందిగామ కృష్ణ,పాపిట్ల సత్యనారాయణ,పీ. వెంకట్రావు, ఉప్పలయ్య,ప్రతాపనేనివెంకటేశ్వర్లు,జక్కంపూడి కృష్ణ,భాగం హేమంత్, ఎస్ఎఫ్ఐనాయకులు డీ.వెంకటేష్,సంగీత,సాయి, వరుణ్, ఎం.సాయి, సాత్విక,ఉమేష్,వెంకటేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

## ఖమ్మం సీపీకి అఖిలపక్షాల నేతల వినతి పత్రం

## 21 రోజులైనా అరెస్టు చేయలేదని సీపీఐ (ఎం), బీఆర్ ఎస్, సీపీఐ, సీపీఐ (ఎంఎల్,) మాస్ లైన్, న్యూ డెమోక్రసీ నేతల విన్నపం



ఖమ్మం, నేటి శుభోదయ ::: సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను తక్షణమే అరెస్టు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల నేతలు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. అక్టోబర్ 31వ తేదీ ఉదయం 5.30 గంటల ప్రాంతంలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) నాయకులు సామినేని రామారావును ఆయన ఇంటి వద్దనే కొట్టంలో హత్య చేశారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కంద్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి అతి దారుణంగా హత్య చేశారని రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రామారావు ఉన్నంత కాలం గ్రామంలో సీపీఐ (ఎం) ను ఓడించటం సాధ్యం కాదని, రాజకీయ కక్షతో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్ని కిరాతకంగా హత్య చేశారని ఆరోపించారు. రామారావు హత్య జరిగి ఇప్పటికీ 21 రోజులు అవుతున్నా.. ఆయన సతీమణి స్వరాజ్యం హంతకులను స్వయంగా చూశానని చెబుతున్నా... వారి పేర్లతో సహా పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. రామారావు నిస్వార్థ ప్రజానాయకులు, పాతర్లపాడు గ్రామానికి రెండుసార్లూ ఏకగ్రీవ సర్పంచ్ గా పని చేశారని వివరించారు. ఆయన సతీమణి సైతం ఒకసారి సర్పంచ్ గా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు సొంత భూములు పంచిన చరిత్ర వారికి ఉందన్నారు. రైతు సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా.. సుమారు 50 ఏళ్లపాటు సీపీఐ (ఎం) నాయకునిగా ఆయన కొనసాగిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం తన స్వగ్రామంలో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న రామారావును అన్యాయంగా హతమార్చారని తెలిపారు. హంతకులతో పాటు హత్యకు కుట్ర దాల్చిన వారిని అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీని కలిసి వినతి పత్రం సమర్పించిన అఖిలపక్ష నేతల్లో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బీఆర్ ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, వై. విక్రం తదితరులు ఉన్నారు.

# పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్

## మంచిప్పలో నూతన పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని,మంచిప్ప



గ్రామం,పరిసర తండాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పష్టం చేశారు.మంచిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామస్తులకు, చుట్టుపక్కల




తండాలకు ఈ దవాఖాన ఎంతో ఉపయోగకరమని,ముఖ్యంగా వృద్ధులు,గర్భిణీలు,వ్యాధిగ్రస్తులు నాణ్యమైన వైద్యం పొందడానికి ఇది పెద్ద సహాయమని తెలిపారు.పాత డిజైన్ ప్రకారమే రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుంది,ఒక్క గుంట భూమి కూడా ప్రజల నుంచి తీసుకోబోదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం అని పేర్కొన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లక్షా 50 వేల రుణ భరోసా కల్పించామని చెప్పారు.మహిళా సంఘాలు కలిసి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే మోడల్,సోలార్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ సరఫరా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రభుత్వానికి బలం చేకూర్చుతున్నాయని తెలిపారు. అదే విధంగా మునుపటి ప్రభుత్వంలో మంచిప్ప రిజర్వాయర్ పరిమాణం పెంచే నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలతో కలిసి తాము కూడా నిరసనతెలిపిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్కే కట్టుబడి ఉన్నామని అన్నారు.

### గ్రామాభివృద్ధిపై మాట్లాడుతూ....

గత ప్రభుత్వంలో మంచిప్ప బ్యాంకును ఎత్తివేయాలని ప్రయత్నించగా,తాము గెలవగానే ఆ నిర్ణయాన్ని నిలిపివేసినట్లు తెలిపారు.త్వరలో క్రొత్త బ్యాంక్ భవనాన్ని ప్రారంభించబోతున్నాము అని చెప్పారు.రాబోయే మూడు సంవత్సరాల్లో మంచిప్ప గ్రామంలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకుండా,అందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,మండల అధ్యక్షులు సాయిరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు రాజేష్,మాజీ జెడ్పిటిసి మోహన్,మాజీ ఎంపిటీసీ శంకర్,వైద్యులు,ఆరోగ్య సిబ్బంది,స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు

## పెద్దమ్మ తల్లి దేవాలయంలో మత్స్యకారుల ప్రత్యేక పూజలు



ముత్తారం:నేటి శుభోదయం-21: ముత్తారం మండల కేంద్రంలో మత్స్యకార దినోత్సవాన్ని జెండా ఎగరవేసి మత్స్యకార సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నీ పెద్దమ్మతల్లి దేవాలయంలో మత్స్యకారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుల పెద్ద మనుషులు ఆకుల ఓదెలు,మల్యాల దేవేందర్,పారుపల్లి ముత్తారం సొసైటీ సెక్రెటరీ కుక్కల చంద్రమౌళి,మాజీ సర్పంచ్ రజిత రఫీ మాట్లాడుతూ ముత్తారం మత్స్యకారులు సంఘబలం పెంపు,చేపల వేటకు అనుకూలమైన నీటి వనరుల పరిరక్షణ,ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్యకార సంక్షేమ పథకాలపై అవగాహన పెంపు గురించి మాట్లాడారు. నీటిమీద ఆధారపడిన మత్స్యకార కుటుంబాల జీవనం మరింత మెరుగుపడాలంటే ప్రభుత్వ సహాయం సమయానికి అందాలని వారు అభిప్రాయపడ్డారు.మత్స్యకార దినోత్సవం సందర్భంగా గ్రామంలోని యువ మత్స్యకారులకు పెద్దలు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలోమత్స్యకారులు తాడవేన మహేందర్,రుద్రవేన శంకర్,మల్యాల బాలు,కలవేన బాలమల్లు,అనుము గోపాల్,అనుము ప్రశాంత్,కలవేన మధుకర్,కలవేన కిరణ్,తూటి ప్రవీణ్,అనుము శ్రీకాంత్,తాడవేన చిన్న రాయమల్లు,అనవేన శంకర్,గుడి శంకర్, యువకులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రత విషయంలో...



### రాజీ ప్రశక్తిలేదని...
### తహశీల్దార్ సరస్వతీ...
### సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్పరాజు...
### సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్..

వి.ఆర్.పురం,నవంబర్21(నేటి శుభోదయ ప్రతినిధి): ప్రయాణికుల భద్రత విషయంలో, రాజీపడే ప్రశక్తి లేదని,టూరిస్టులు, బోట్ లో మద్యంసేవించి ప్రయాణించినా! బోట్ సిబ్బంది, బోట్ డ్రైవర్ డ్రైవింగ్ చేసినా తప్పేనని ఇలాంటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు,ఎస్సై సంతోష్ కుమార్,స్పష్టంచేశారు.శుక్రవారం తహశీల్దార్ సరస్వతీ పర్యవేక్షణలో తహసీల్దార్ కార్యాలయంలో టూరిజం బోట్ యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్పరాజు,మాట్లాడుతూ! మండల తహశీల్దార్ సమక్షంలో బోటు యజమానులు, మరియు సిబ్బంది,టూరిజం డిపార్ట్మెంట్, సమావేశానికి హాజరయ్యారని వివరించారు.



ఫైర్ డిపార్ట్మెంట్,కోఆర్డినేషన్ తో టూరిస్టులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా, నిర్వహించాలన్నారు.అందరూఈ కోఆర్డినేషన్ చేసుకోని టూరిస్టులకు మంచి ప్రకృతి అందాలను వీక్షించేందుకు సహాకరించాలని సూచించారు. ప్రయాణికులు భద్రత విషయంలోఎటువంటి రాజీ పడకూడదని పూర్తిస్థాయి సేఫ్టీ పద్దతులు, పాటించాల్సిందేనని,చెప్పారు.అన్నీరకాలలైసెన్సులు కలిగి ఉండాలని స్పష్టంచేశారు.అత్యవసర సమయంలో అన్నీ డిపార్ట్మెంట్లు కలిసితగినవిధంగా స్పందించాలన్నారు.ఈసమావేశంలో బోట్ యజమానులు,సిబ్బంది. తదితరులు హాజరయ్యారు.

## కోరుకొండ క్షేత్రంలో ఘనంగా ముగిసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కార్తిక మాసోత్సవాలు. అఖండ దీపారాధనలు..

### చివరిరోజు శుక్రవారం భక్తులకు భారీ అన్న సమరాధన..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం మండల కేంద్రం కోరుకొండ క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తిక మాస ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ముగి సాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల



బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి సహాయ, సహకారాలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం నెలరోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అఖండ దీపారాధనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులతో సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్తీక మాసం చివర రోజు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ అన్న సమారాధన జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వహకులు, గ్రామస్తులు, భక్తులు మాట్లాడుతూ రాజానగరం నియోజక వర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , భక్తుల సహకారంతో నెల రోజుల కార్తీక మాసం నెలరోజులపాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుపమన్నారు. చివరి రోజు శుక్రవారం భారీ ఎత్తున భక్తులకు అన్న సమారాధన జరిపామని పేర్కొన్నారు. తమకు సహకారాలు అందించిన ప్రజా ప్రతినిధులకు, దాతలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గత నెల రోజుల నుంచి నిర్వహిస్తున్న కార్తీక మహా అన్న సమారాధనకు జిల్లా వ్యాప్తంగా స్వామివారి భక్తులు, సందర్శికులు, స్వాములు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

# అవయవ దానం గొప్పది

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: అవయవ దానం ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ అని, అవయవ దానంకు దాతలు ముందుకు రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ స్థాండింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శుక్రవారం న్యూఢిల్లీలో పార్లమెంటు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మానవ అవయవాలు, కణజాల మార్పిడిపై చట్టాలు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల నివారణ, చికిత్స విషయాలపై వైద్య నిపుణులతో కలిసి చర్చించడం జరిగిందన్నారు. భారత దేశంలో అవయవ దానానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు, బలమైన చట్టాల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రయత్నాలు చర్యలు అభినందనీయం అన్నారు.దేశ వ్యాప్తంగా అవయవ దానం - ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ అంటూ ప్రచారం, అవగాహన చేద్దాం అని సమావేశంలో తీర్మానం చేశాం అన్నారు. అవయవ దానం కోసం దాతలు ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

## మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

### టోర్నమెంట్ లో గెలుపొందిన స్టేషన్ తిమ్మాపూర్
### కొత్తూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోలి రవీందర్,పాశం గణేష్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 21: క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని వైస్ చైర్మన్ దోలి రవీందర్,పాశం గణేష్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఇముల నర్వ గ్రామంలో ఐదు రోజులపాటు మైక్రోసాఫ్ట్ మండల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఆధ్వర్యంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగింది.మండల్ లెవెల్ వాలీబాల్ పోటీల్లో స్టేషన్ తిమ్మాపూర్ విన్నర్ టీం,రన్నర్ టీం కొత్తూరుకు ఎంపీడీవో అరుంధతి చేతుల మీదుగా బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దోలి రవీందర్,పాశం గణేష్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ధీరుల సౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు..!

### నవ్య సమాజ స్థాపనే చాపకూడు సిద్ధాంతం..!
### పాఠ్యాంశాల్లో పల్నాడు చరిత్ర పుటాలు ప్రస్ఫుటించాలి..!
### సాంప్రదాయంగా సమనత్వం చాటేలా చాపకూడా ఘట్టం..!
### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యేలు చదలవాడ, జూలకంటి



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నవంబర్ 21:( నేటి శుభోదయ): ధీరుల సౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు ఉద్ఘాటించారు. శు





క్రవారం వీరుల మహోత్సవాలను పురస్కరించుకొని మూడవరోజు వీరుల దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన చాపకూడు కార్యక్రమానికి జీవి, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జిల్లా ఎస్పీ కృష్ణారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వీరుల ఆలయంలో ఆనాడు పల్నాటి యుద్ధం వైభవాన్ని ప్రతిబింబించే ఆయుధ సంపదను చూపించి, దగ్గరుండి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కులాలకు, మతాలకు, వర్గ వైష్యమ్యాలకు అతీతంగా పల్నాటి బ్రహ్మానాయుడు ప్రవేశపెట్టిన శతాబ్దాల నాటి సాంప్రదాయ సిద్ధాంతమైన చాపకూడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ జీవి మాట్లాడుతూ.. ఆధునిక సామాజిక దృక్పథం ఉన్న మహోన్నతమైన వ్యక్తి అలనాటి పలనాటి మంత్రి బ్రహ్మానాయుడు అని కొనియాడారు. చాపకూడు సిద్ధాంతంతో సమానత్వాన్ని చాటి , భావి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అదే సాంప్రదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆచరిస్తున్నారు కాబట్టే.., మాచర్ల నియోజకవర్గం ఒక ప్రశాంతమైన వాతావరణంలో పయనిస్తుందని చెప్పారు. అమరావతి, పోలవరం అభివృద్ధికి



ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని.., నదులు అనుసంధానంతో రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని జోష్యం చెప్పారు.

### నవ్య సమాజ స్థాపన చాపకూడు సిద్ధాంతం - ఎమ్మెల్యే చదలవాడ

నవ్య సమాజ స్థాపన కోసం ఆనాడు పల్నాటి మంత్రి బ్రహ్మానాయుడు చాపకూడు సిద్ధాంతాన్ని సమాజానికి పరిచయం చేశారని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ఉద్ఘాటించారు. కుల, మతాల మధ్య ఏర్పాటు చేసుకున్న గోడలను సమానత్వమనే ఆయుధంతో బద్దలుకొట్టి నవ్య సమాజ స్థాపనకు చాపకూడు సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారన్నారు. పలనాడుకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

పాఠ్యపుస్తకాల్లో పలనాడు చరిత్ర ప్రస్ఫుటించాలి - ఎమ్మెల్యే జూలకంటి

### 11వ శతాబ్దం నాటి పల్నాటి చరిత్ర భావితరాలకు గుర్తుండేలా

విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో పల్నాడు చరిత్ర ప్రస్ఫుటించేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభ్యర్థించారు. మాచర్ల నియోజక వర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పుకొచ్చారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులకు వేలకోట్లు వెచ్చించి, పల్నాడు ప్రాంతాన్ని ఆర్థిక ప్రగతి వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాల కల వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి, లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ఈ బృహత్తర ప్రాజెక్టుకు త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందని ఆయన చెప్పారు. అలానే జల్ జీవన్ మిషన్, మాచర్ల పట్టణం అమలు చేయనున్న అమృత్ స్కీంకు త్వరలోనే వాటికి శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు, వీరాచారవంతులు, ప్రజలు పాల్గొన్నారు

# డొంకేశ్వర్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### తహసీల్దార్ కార్యాలయం,రైతు వేదిక,కొనుగోలు కేంద్రం సందర్శన
### భూభారతి దరఖాస్తులపై సమీక్ష
### కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పెండింగ్ ఆర్జీలపై ఆరా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్,భూభారతి రెవెన్యూ



సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు,సిబ్బందితో సమీక్ష జరిపారు.వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు,ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంతమందికి నోటీసులు ఇచ్చారు,క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియకు అనుగుణంగా ఆన్ లైన్లో అన్ని అంశాలను అప్లోడ్ చేశారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు.తిరస్కరణకు గురైన దరఖాస్తులకు సంబంధించి,స్పష్టమైన కారణాలను పేర్కొనాలని సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.గడువు లోపు ఎస్.ఐ.ఆర్ పూర్తి చేయాలని అన్నారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ మంజూరీలపై ఆరా తీశారు.దరఖాస్తులు అందిన వెంటనే అర్హులైన వారిని గుర్తిస్తూ వెంటవెంటనే మంజూరీ జాబితాలు పంపాలని ఆదేశించారు.ఆధార్ అవసరం అయిన విద్యార్థులకు జనన ధృవీకరణ పత్రాలను సత్వరమే మంజూరు చేయాలని అన్నారు.అనంతరం కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం సేకరణ తీరును పరిశీలించారు. ఇంకనూ పది శాతం వరకు వరి కోతలు మిగిలి ఉన్నాయని నిర్వాహకులు తెలుపగా,రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు.మిల్లుల వద్ద దొడ్డు రకం ధాన్యం సైతం సకాలంలో దిగుమతి చేసుకునేలా చూడాలని,ఒకవేళ ఎక్కడైనా అన్ లోడింగ్ చేసుకోకపోతే నేరుగా తన దృష్టికి తేవాలని కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.రైతులు ఇబ్బందులు పడకుండా,సకాలంలో ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని,తద్వారా రైతుల ఖాతాలలో వెంటనే బిల్లులు జమ అవుతాయని అన్నారు.రైతు వేదికను సందర్శించిన సందర్భంగా కలెక్టర్ స్థానిక రైతులతో భేటీ అయ్యారు.ధాన్యం అమ్మకాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ఆరా తీయగా,అలాంటిదేమీ లేదని ధాన్యం అమ్మకాలు సాఫీగా జరిగాయని రైతులు తెలిపారు.వరితో పోలిస్తే అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ పంట సాగుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని గుర్తు చేశారు.రబీ సీజన్ కు సంబంధించి కూడా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ నరేష్ కుమార్,మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 24 న చింతూరు లో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి..




కూనవరం:నవంబర్ 21: (నేటి శుభోదయం): ఈ నెల 24 వ తారీఖున సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు ఉన్న పాయం సీతక్క స్థూపానికి రంగులు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమర వీరుల వారోత్సవాలు 24 వ తారీఖున చింతూరులో జరుగుతుందని మండలంలోని ప్రజలు జయప్రదం చేయాలని అన్నారు. అమర వీరుల త్యాగాలు ఎన్నటికీ మరువ లేనివి అని అన్నారు.వారి వల్లే మన్యంలో అభివృద్ధి జరిగిందని వారి త్యాగాల ఫలితమే ఈ ప్రాంతం అభివృద్ధి కి నోచుకోందని అన్నారు.గిరిజన హక్కులు వరి చట్టాల గురించి






ప్రాణాలు సైతం లెక్క చేయక పోరాడారని గుర్తు చేసారు.గతంలో సీపీఎం పార్టీ నుండి గెలిచిన గిరిజన ఎమ్మెల్యే ల వల్లే భద్రాచల నియోజక వర్గం అభివృద్ధి చెందిందని వారి సేవలు చిరస్మరనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు,పాయం సీతారామయ్య,బాబు బొర్రయ్య,మడకం నాగమణి తాళ్లూరి శ్రీనివాసరావు,తెల్లం తమ్మయ్య, మడెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థుల ఎంపిక



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో 10 పాఠశాలల నుంచి 11 జట్లు పాల్గొన్నాయి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన అమీనా 10వ తరగతి , ఆదిత్య 9వ తరగతి, చరణ్య 8వ తరగతి మరియు ప్రైవేటు పాఠశాలకు చెందిన శ్రీ రామకృష్ణ



విద్యాలయం చెందిన వై శీహరి 10 వ తరగతి, ఎల్ ఆదిత్య 9వ తరగతి, ఎస్ సాయితేజ 8వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు అనంతరం మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర రావు, పాఠశాల జీహెచ్ఎం విద్యావతి, పొలం తిరుపతి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో ఈ పోటీలు నవంబర్ 28న జరగనున్నాయని చెప్పారు. విద్యార్థులు పాఠశాల స్థాయి, మండల స్థాయి అసాధారణ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావటం , గొప్ప విషయమని కొనియాడారు. ఈ విద్యార్థులు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకోని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# అన్ని రంగాల్లో పలనాటి పౌరుషాన్ని చూపాలి..!

## ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు





మాచర్ల ఆర్సి ఇన్చార్జి నవంబర్ 21 :(నేటి శుభోదయ): అన్ని రంగాల్లో పలనాటి పౌరుషాన్ని చూపాలని ప్రభుత్వ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు. కారంపూడి వీరుల మహోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం



ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన.., వీరుల ఆలయ ప్రాంగణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందేలను ఆయన ప్రారంభించారు. అనంతరం అదే ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కబాడీ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 21 :(నేటి శుభోదయ): క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే జూలకంటి



బ్రహ్మారెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి స్పష్టం చేశారు. వీరుల మహోత్సవం పర్వదినాలను పురస్కరించుకుని మూడవరోజు శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. కమిటీ సభ్యులను అభినందించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం శ్రీ వీర్ల అంకమ్మ తల్లి, శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అనంత పద్మనాభ స్వామి ఆలయ కోనేరుకు శంకుస్థాపన

## రూ.15 లక్షలతో పనులు ప్రారంభించిన ఆలయ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి

## పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయప్రతినిధి నవంబర్ 21: కొత్తూరు మండలంలోని పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయ పనులకు ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో ఆలయ కోనేరుకు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి రమేష్,పద్మా రెడ్డి, రమేష్,శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి, ఎర్రోళ్ల జగన్,మాజీ కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డి,రాజు,దేశాల భీమయ్య, బుచ్చిరెడ్డి,మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు గీతాంజలి విద్యార్థులు ఎంపిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రీ టౌన్ శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పి నవదీప్ , వై సంజన, జి ఈశ్వర్ ప్రకాష్ లు జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం ఖమ్మం అర్బన్ మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మూడవ జోన్ లో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 28వ తేదీన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఈ విద్యార్థులు పాల్గొంటారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, పాఠశాల డైరెక్టర్లు టి పద్మ, టి అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# స్వామిత్వ తో గృహాలకు పూర్తి చట్టపరమైన భద్రత



పులిచెర్ల, నవంబర్ 21,(నేటి శుభోదయ) :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వామిత్వతో గృహాలకు పూర్తిస్థాయిలో చట్టపరమైన భద్రత కలుగుతుందని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం,106 రామిరెడ్డిగారిపల్లి లో శుక్రవారం స్వామిత్వపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వామిత్వ తో గృహాలు కలిగే ప్రయోజనం గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనితా, కార్యదర్శి శ్రీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం

## హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 21 : కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుల నరసింహ యాదవ్,పల్లె అంజయ్య, కుమ్మరి మహేష్, కానం ఉదయ్ కుమార్ గౌడ్,మున్నూరు యుగేందర్,, కరెడ్ల నరేందర్ రెడ్డి,కంచుకోట నర్సింలు, పల్లె అశోక్,పవన్ కుమార్ రెడ్డి ,కొక్కుల్ల కుమార్ వెంకటేశ్వర్ జీ,కనుగుల మహేష్ కానం సందీప్ గౌడ్,ఉడిత్యాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

# ' సనాతన ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పని చేస్తా..'

## 'మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి.. '

## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు 'కంబాల శ్రీనివాసరావు'

## ఆలయం ఆవరణలో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటన..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం శ్రీ చక్రద్వారా బంధం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం వద్ద గురువారం రాత్రి లక్ష దీపోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. కమిటీ వారి ఆహ్వాన మేరకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలయంలో స్వామి వారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. మనమందరం భారతీయులమని, కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా జీవించాలని సూచించారు. ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, దేశాల నరేష్, మండే గౌతంమ్, నండూరి దుర్గారావు, రాంబాబు, కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## కురుమ సంఘ కళ్యాణ మండపానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలంలోని కాస్ బాగ్ తాండలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల నిధులతో కూడిన గ్రామపంచాయతీ భవనానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు.ఇచ్చిన మాట ప్రకారం కాస్ బాగ్ తాండకు గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుటకు నిధులు కేటాయించానని అన్నారు.ఆరు నెలల లోపే భవనాన్ని నిర్మించి ప్రారంభోత్సవానికి తయారు చేయాలని అధికారులను సూచించారు.అలాగే మోపాల్ మండల కేంద్రంలో కురుమ సంఘ కళ్యాణ మండపం కోసం భూమి పూజ చేయడం జరిగింది.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కురుమ కులస్తులకు కళ్యాణ మండపానికి తన వంతు నిధులు కేటాయిస్తానని చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.త్వరగా భవన నిర్మాణం చేపట్టాలని తన సొంత ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు కేటాయిస్తాని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కురుమ సంఘ ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క సంఘ సభ్యుడు కలిసి ఉండాలని,కళ్యాణ మండప నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు.సంఘ సభ్యులు అందరూ కలిసి ఇంకా కొంత చందాలు వేసుకొని,ఎక్కువ డబ్బులు జమ అయ్యేటట్టు చూసుకోవాలని అన్నారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అలాగే సారంగాపూర్ ఫ్యాక్టరీని బెల్లం ఫ్యాక్టరీగా మార్చడానికి ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడానికి కట్టుబడి ఉందని,కేంద్ర ప్రభుత్వం దీన్ని అడ్డుకుంటుందని ఎద్దేవా చేశారు.బిజెపి,బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయని,టిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఎద్దేవా చేశారు.ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి,అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నూడా చైర్మెన్ కేశవేణు,ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,కురుమ సంఘ అధ్యక్ష,కార్యదర్శులు,సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి,సంఘ సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి

## రైల్వే జీఎంకు ఎంపీ చేసిన విజ్ఞప్తితో నిర్మించిన రైల్వే శాఖ

## పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చారంటూ

## పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ ( ఎల్ సీ నంబర్ 112) నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు 900 మీటర్ల మేరకు సీసీ రోడ్డును రైల్వే శాఖ పూర్తి చేసింది. నాగులవంచ, పాతర్లపాడు గ్రామాల రైతులు కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ కోసం తమ వ్యవసాయ భూములు ఇచ్చారని, ఈ లైన్ తర్వాత వారి పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపీ గతంలో రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సిసి రోడ్డు నిర్మించాల్సిందిగా సూచించారు. దీంతో స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ రైల్వే శాఖ నిధులతో మూసేసిన రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్ఎస్పి మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి చేయించారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడపా వెంకట రామ నరసయ్య, రైతులు, స్థానికులు నెల్లూరి రమేష్, వంకాయలపాటి వెంకటరమణ, ఎల్లంపల్లి నాగేశ్వరరావు, అమరబోయిన బసవయ్య, కొల్లా సైదులు, తోట వెంకటరావు, మోరంపూడి బాబు, వేటుకూరి నాగేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# పది దాటినా కార్యాలయానికి రాని ఆఫీసర్లు ...

## తీరిగ్గా విధులకు వస్తున్న ఉద్యోగులు

## షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ తీరుపై ప్రజల మండిపాటు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 21 : ఉదయం 10 దాటిన సంబంధిత ఉద్యోగస్తులు ఉద్యోగాలకు రావడంలేదని ప్రభుత్వ సేవల కోసం వస్తున్న ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని షాద్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉదయం 10 దాటిన రిజిస్ట్రేషన్ అధికారితో పాటు సంబంధిత సిబ్బంది కూడా ఎవరు హాజరు కాకపోవడం కార్యాలయం మొత్తం కుర్చీలు ఖాళీగా కనపడటం చూసి ప్రజలు విసుగు చెందుతున్నారు. సకలానికి ఉద్యోగానికి రాకుండా ఇలా కాలయాపన చేస్తూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఉద్యోగస్తులు ఆలస్యంగా రావడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉదయం 10 దాటిన కనీసం కార్యాలయంలో జవాబు ఇచ్చేవారు కూడా కరువయ్యారని ఇలా ప్రభుత్వ ఉద్యోగాలను గాలికి వదిలేసి జీతాలు తీసుకుంటున్న ఉద్యోగస్తులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న విషయం తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. మరి వీళ్ళకు చెప్పేది ఎవరు..? మీరే ఆలోచించండి..? రోజు ప్రహసనంగా మారుతున్న ఈ తాతంగంపై ఉన్నతాధికారులు దృష్టిచారించాల్సిన అవసరం ఉంది సకాలంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన అవసరం ఉంది.

# మతుకువారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సురేష్



పులిచెర్ల, నవంబర్ 21,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం మ తుకువారిపల్లి. పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సురేష్, కార్యదర్శి గా చైతన్య, ప్రధాన కార్యదర్శిగా జయచంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు టిడిపి మండల పరిశీలకులు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనంజయ నాయుడు,టిడిపి నాయకులు కుమార్ రెడ్డి,బండ్ల రమేష్, ముల్లంగి వెంకటరమణ,మురళి నాయుడు, సుబ్రమణ్యం నాయుడు, సరస్వతి,మదన తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ ఆర్ రోడ్డుకు కేంద్రం నిధులు ఇస్తే జీర్ణించుకోలేకపోతున్న కల్వకుంట్ల కవిత

## బిజెపి పార్టీ ని విమర్శించే స్థాయి కవిత కు లేదు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



కేశంపేట (ప్రతినిధి నేటి శుభోదయ): బిజెపి పార్టీ ని విమర్శించే స్థాయి కల్వకుంట్ల కవిత కు లేదని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కేశంపేట్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..బిజెపి పార్టీని విమర్శించే స్థాయి కల్వకుంట్ల కవితకు లేదని అన్నారు. త్రిబుల్ ఆర్ కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారు అని అన్నారు.తెరాస ఆయాంలో మీ కుటుంబం చేసిన అరాచకాలు అందరికి తెలుసని అన్నారు.ప్రజా అవసరాల దృష్ట్యా జాతీయ రహదారులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే విమర్శించడం కవితకు తగదని అన్నారు.రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడ ఒక్క రోడ్డు కూడ వేయలేని పరిస్థితి మీ కుటుంబ పాలన అని అన్నారు.మీ కుటుంబ పాలనపై రాష్ట్ర ప్రజలు విసిగి చెంది గద్దె దించిన సంగతి మర్చిపోయావా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు పల్లె అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నర్సింలు, జిల్లా నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి, జిల్లా యువమోర్చ కార్యదర్శి కాణం ఉదయ్ కుమార్ గౌడ్, యువమోర్చ అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ , మండల నాయకులు కుమార స్వామి గుప్తా కనుగుల మహేష్, తలసాని పవన్ కుమార్ ,వెంకటేశ్వర జి, బూత్ అధ్యక్షులు శ్రీశైలం, సందీప్, మరియు మహేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నేడు అతిరథ మహారధులతో కోడిపోరు..!





మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నవంబర్ 21:( నేటిశుభోదయ): వీరుల మహోత్సవాల్లో భాగంగా పలనాటి యుద్ధానికి దారి తీసిన కీలక ఘట్టం కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నందుకు శనివారం అతిరథ మహారధులు తరలివస్తున్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. విచ్చేస్తున్న అతిథులకు ఉదయం 11 గంటలకు స్థానిక చింతపల్లి అడ్డరోడ్డు నుంచి కూటమి పార్టీల శ్రేణులు ఘన స్వాగతం పలుకుతాయి. అనంతరం సాంప్రదాయబద్ధంగా నిర్వహించే కోడిపోరు మీరు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు.

# వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వెంకటాపూర్ తండాలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించి



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ ( 20నవంబర్): వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వెంకటాపూర్ తండాలో ఇందిరమ్మ ఇళ్ళ ప్రారంభించి, ఎమ్మెల్య క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలం మదనపల్లి గ్రామ గిరిజన చెంచులకు 29 ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసీడింగ్స్ అందజేసి మరియు ధారూర్





మండల కేంద్రంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



వికారాబాద్: నేటి శుభోదయ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# నేడు జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్**

**మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో**

**100 ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహణ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (నవంబర్, 22న) శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా మార్కెటింగ్ సేల్స్ అండ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టుకు ఎస్సెసి, ఏదైనా డిగ్రీ అర్హత గల 20 నుండి 40 వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 100 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9666710273 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### "జై శ్రీరామ్" నినాదాలపై పెట్టిన కేసులో..

# 18 ఏళ్ల తర్వాత తీర్పు

**షాద్ నగర్ కోర్టులో హాజరైన బీజేపీ నాయకులు**

**దేశభక్తి నినాదాలపై పెట్టిన కేసును కొట్టివేసిన న్యాయమూర్తి**



షాద్నగర్ నియోజకవర్గము నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 21 : 2008 డిసెంబర్ 6 సంఘటన సందర్భంగా "భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్" అని నినాదాలు చేసినందుకే బీజేపీ నాయకులపై ఆనాడు పోలీసులు పెట్టిన కేసు సరిగ్గా 18 ఏళ్ల తర్వాత కొట్టివేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కోర్టులో న్యాయ విచారణలో భాగంగా శుక్రవారం సంబంధిత న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుతో బిజెపి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. షాద్ నగర్ కోర్టులో మొత్తం 16 మందిలో 14 మంది కోర్టుకు హాజరై, 18 ఏళ్లుగా తప్పుడు ఆరోపణలతో నడిపిన కేసుపై తమ నిర్దోషిత్వాన్ని ధైర్యంగా నిరూపించుకున్నారు. వారిలో స్థానిక బిజెపి నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పి. కృష్ణారెడ్డి, నందిగాం వెంకటేష్, అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్త, నరసింహా గౌడ్, బాల్వాస్తు రెడ్డి, వెంకటేష్ దివిటీ, రాఘవులు, వెంకటేష్ యాదవ్, కుమారు, శ్రీరామ్ యాదవ్, కొండల్ రెడ్డి, వీర ఆంజనేయులు రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ దీర్ఘ న్యాయ ప్రయాణంలో పరమపదించిన అనాటి మహిళా నాయకురాలు వనంఝాన్సీ, ఖాజాన్న గౌడ్ ని నాయకులు భావపూర్వకంగా స్మరించారు. కేసుకు సంబంధించిన న్యాయ ప్రక్రియలను అడ్వకేట్ మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మురళి నిబద్ధతతో పర్యవేక్షించారు.

**"మా గొంతులను నొక్కలేరు!"**

**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘాటైన వ్యాఖ్య**

జైశ్రీరామ్ నినాదంపై నమోదైన కేసుకు సంబంధించి కోర్టు కేసును అధికారికంగా కొట్టివేయడంతో, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ధృడంగా స్పందిస్తూ "దేశభక్తిపై పెట్టిన తప్పుడు కేసులు ప్రజల మనసుల్లోని జాతీయ భావాన్ని ఎప్పటికీ అణగదొక్కలేవనీ పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారవచ్చు కానీ భారత్ మాత పట్ల ఉన్న మా నిబద్ధతను ఎవరూ ఆపలేరు" అని పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీలు మరచిన పాలకులు

**సమస్యల్లో జర్నలిస్టు కుటుంబాలు**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతి పత్రం**



మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్21,(**నేటి శుభోదయ**): టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సలీమా మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. జర్నలిస్టులకు మెడికల్ హెల్త్ కార్డులు అందించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. మేడ్చల్ జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ జి హరిప్రసాద్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఉన్నటువంటి జర్నలిస్టు ఇంటి స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలోనూ జిల్లాలోనూ అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఎక్రిడేషన్ కార్డులు ఇప్పించాలన్నారు. జర్నలిస్టులకు ఇచ్చే హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రి లలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కో కన్వీనర్ పి మల్లేష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై దాడులు ఎక్కువయ్యాయని , జర్నలిస్టులకు భద్రత కల్పించాలని దానికై పోలీస్ అధికారులతో, రెవెన్యూ, సమాచార అధికారులతో జర్నలిస్టుల సంఘాలతో కమిటీలు ఏర్పాటు చేసి జర్నలిస్టులపై దాడి చేసే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. దేనికై ప్రత్యేక చట్టాలను తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడహాక్ కమిటీ సభ్యులు సింగం రాజు, పాండు, రవి, నరేందర్ జర్నలిస్టులు బాలు, మోహన్ రెడ్డి, జె సుధాకర్, హుస్సేన్, రోజా రాణి, సత్యనారాయణ, అరుణ్ కుమార్, దుర్గాప్రసాద్, సురేష్, రామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు



ముత్తారం:నేటి శుభోదయం-21: ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో వికాస్ తరంగణి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 90 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,40 మందికి పైగా వీఐఏ టెస్టులు నిర్వహించారు.జిల్లా వైద్యాధికారి శ్రీవాణి సహాయ సహకారాలు అందించిగా,పెద్దపల్లికి చెందిన డాక్టర్ లీలావతి,మాధురి లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వీటీ-144 మహిళా ఆరోగ్య సమన్వయకర్త సుజాత, సెంట్రల్ కమిటీ కోశాధికారి బి అశోక్ రావు,పెద్దపల్లి వికాస్ తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరం ఏర్పాటుకు ముత్తారం సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ లు సహాయ,సహకారాలు అందించారు.

# ఘంటసాల పాటే శ్వాస-ఆ పాటపైనే దేవీప్రియ ధ్యాస

**ఖమ్మం ఘంటసాలగా ప్రసిద్ధి**

**30 న సంగీతోత్సవం**

ఖమ్మం కల్చరల్, అనేటి శుభోదయ ::: ఘంటసాల పేరు తెలియని తెలుగువారు వుండరు.ఆయన పాట వినిపించని పల్లె,పట్నం వుండదు.ఆ అమర గాయకుని స్వరంలో గుడిగంట మోగినంత శ్రావ్యత తొణికిసలాడుతుంది. ఆ మధుర గాయకుడు పరమపదించి 51 ఏళ్లు దాటినా ఆయన పాటకు తెలుగు రాష్ట్రాలలోని వందలాది కళా సంస్థలు పట్టాభిషేకం చేస్తూ స్వర నీరాజనం పలుకుతూనే వున్నాయి.1974 లో ఘంటసాల చనిపోయాక ఆయన పాటలను బతికించాలన్న లక్ష్యంతో ఖమ్మానికి చెందిన దేవపంగు దేవీప్రియ




1976 లో పద్మశ్రీ ఘంటసాల కల్చరల్ అసోసియేషన్-ఖమ్మం పేరుతో సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి ఏటా అమర గాయకుని జయంతి,వర్ధంతులను నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భాల్లో పాటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.1976 లో నిర్వహించిన పాటల పోటీలలో వందేమాతరం శ్రీనివాస్ పాల్గొని ప్రధమ బహుమతి పొందడం విశేషం.అప్పుడాయన వయసు పన్నెండేల్లు. ఖమ్మంలో వున్న వాయిద్య బృందంచే తాను ప్రధాన గాయకునిగా అనేక సంగీత విభావరులు దేవీప్రియ నిర్వహించి పాటల ప్రేమికులను అలరించారు.

**ఇదీ..నేపథ్యం**

**పువ్వు పుట్టగానే**

పరిమళిస్తుందన్న చందంగా 6 ఏళ్ల ప్రాయం నుంచే దేవీప్రియ పాఠశాలలో పాటలు పాడుతూ సంగీతానికి శ్రీకారం చుట్టారు.ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వందేమాతరం ప్రార్థనా




గీతంతో పాటల ప్రయాణానికి తొలి అడుగు పడింది.దేవీప్రియ కంఠ మాధుర్యాన్ని గమనించిన ఉపాధ్యాయులు,స్నేహితులు వెన్నుతట్టి ప్రోత్సాహించారు. ఎదిగేకొద్దీ పాటలు పాడడంలో రాటుదేలారు. ఆ తరువాత తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ పాటల పోటీలు జరిగినా అక్కడ పాల్గొని మొదటి బహుమతి



అందుకోవడం రివాజుగా మారింది. విజయవాడ తుమ్మలపల్లి కలాక్షేత్రంలో జగదేక వీరుని కథ చిత్రంలోని శివశంకరీ శివానంద లహరి శాస్త్రీయ గీతాన్ని ఆలపించి సినీ నేపధ్యగాయకుడు, కర్ణాటక సంగీత విద్వాంసులు మంగళంపల్లి బాలమురలీకృష్ణ చేతులమీదుగా ప్రథమ బహుమతి అందుకొని సత్కారం పొందారు. ఈ సందర్భంగా మంగళంపల్లి దేవీప్రియ నుద్దేశించి పిట్ట కొంచెం కూత ఘనం అని కితాబులందుకున్నారు. 49 ఏళ్ల కిందట దేవీప్రియ స్థాపించిన పద్మశ్రీ ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ ప్రేరణతో నేడు అనేక సంస్థలు వెలిశాయి.ఆయన వేసిన పునాదులపై అవి విరాజిల్లుతున్నాయి.ఎంతోమంది ఆయన బాటలో నడిచి నేడు గాయకులుగా రాణిస్తున్నారు. ఘంటసాల పాటే దేవీప్రియకు శ్వాస.ఆ పాటలపైనే ఎపుడూ ధ్యాస. ఆ పాటలతోనే దశాబ్దాలుగా పయనం ఆ పాటలతోనే జీవనం.ఎవరో అన్నట్టు కళ్లు మూసి వింటే ఘంటసాల కళ్లు తెరిచి చూస్తే దేవీప్రియ కనిపిస్తాడు అన్నమాట అక్షరాలా నిజం. సినీ సంగీత దర్శకులు సత్యం,కీరవాణి,వందేమాతరం శ్రీనివాస్,ఘంటాడి కృష్ణల ప్రశంసలందుకున్న దేవీప్రియ ఎనిమిది పదుల వయసులో కూడా ఘంటసాల పాటలు పాడుతూ సంగీత ప్రియులను అలరిస్తోన్న దేవీప్రియ అభినందనీయుడు.

**30 న సినీ సంగీతోత్సవం**




దేవీప్రియ ఆధ్వర్యంలోని ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సమర్పణలో సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్ సౌజన్యంతో ఈనెల 30 న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీతోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవీప్రియ,సిరివెన్నెల రవీంద్ర ఫణి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు సినీ గాన లహరి జరుగుతుందని ,సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10 వరకు సంగీత విభావరి నిర్వహించబడుతుందని వివరించారు.సంగీత ప్రియులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# పరిహారం కాదు పరివర్తన రావాలి

**సమాజంలోని కుల, మత, ఆర్థిక అంతరాలు నశించాలి**

**ప్రజల మధ్య సహజీవనం పెంచాలి**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింలు"**

**ఎల్లంపల్లి గ్రామ ఘటనపై"బక్కని" విచారం**

**కులాంతర వివాహాలకు హత్యలు పరిష్కారం కాదు**

**సామాజిక అవగాహన, సాంస్కృతిక మార్పులు రావాలి**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 21 : ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీతో పరుగులు పెడుతున్నా సమాజంలోని కుల, మత, ఆర్థిక అంతరాలు మాత్రం తొలగడం లేదు.. యువతీ యువకుల మధ్య చిగురిస్తున్న ప్రేమలకు ఇవి అడ్డుగోడగా నిలుస్తున్నాయి.. పరువు పేరుతో ప్రేమ వివాహాలను పెద్దలు అంగీకరించడం లేదు. అంతేగాక ప్రేమ పేరుతో కూతురిని దూరం చేశారని, సమాజంలో పరువు తీశారని తల్లిదండ్రులు కక్ష పెంచుకుంటున్నారు. ఫలితంగా పరువు హత్యలు చోటు చేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోందనీ సంఘటనలు జరిగినప్పుడు బాధ్యత కుటుంబాలకు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం కాదు సమాజంలో పరివర్తన వచ్చే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు తెలిపారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

**బక్కని నర్సింలు మాట్లాడుతూ..**

తాజాగా ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లిలో జరిగిన ఓ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్య సభ్య సమాజానికి సిగ్గుచేటుగా మారిందని పేర్కొన్నారు. కూతురు కులం తక్కువ వాడిని ప్రేమించిందని దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను చంపడమే కాకుండా అంతటితో పగ తీరక శవాన్ని కాల్చడం లాంటి దారుణమైన ఘటనను సభ్య సమాజం ఖండిస్తుందని అన్నారు. సమాజంలో కులాంతర మతాంతర వివాహాలు తప్పుకానే కావని పేర్కొన్నారు. ఆ మాటకొస్తే కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మతంత్ర వివాహం చేసుకోలేదా అని వివరించారు. బీబీ నాంచారమ్మను ఆయన వివాహం ఆడారని, ఇంకా చరిత్రలో గాంధర్వ వివాహాలు, ప్రేమ



స్వయం వరాలు ఎంతోమంది ప్రేమ వివాహాలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ గాంధీ నగర్ లో గల బ్రహ్మోపాసన మందిరం సమైక్యత వాదానికి నిదర్శనమని పేర్కొన్నారు. దీనిని రాజా రామ్మోహన్ రాయ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

**సాటి మనిషిని చంపే హక్కు లేదు**

సమాజంలో నానాటికి పెరుగుతున్న కక్షకార్పణ్యాల కారణంగా సాటి మనుషులను తమ స్వార్థం కోసం చంపుతున్నారని ఇలా చంపే హక్కు సృష్టిలో ఎవరికీ లేదని అన్నారు. చంపే అధికారం లేదని ప్రతి ఒక్కరికి సమాజంలో బ్రతికే స్వేచ్ఛ ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటన జరిగినప్పుడు ఓదార్పులు పరిహారాలు ముఖ్యం కావని సమాజంలో సాటి మనుషుల మధ్య పరిహారం కంటే పరివర్తన రావాల్సిన అవసరం ఎక్కువగా ఉందన్నారు. అత్యాచారాలు చేసి డబ్బులు ఇస్తే సరిపోతుందనుకోవడం అవివేకం అన్నారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు ప్రభుత్వం ఖచ్చితంగా ఇలాంటి కేసులు నిందితులకు శిక్ష పడే విధంగా పూనుకోవాలని సూచించారు. సంఘటన జరిగినప్పుడు ఉన్న అధికారులు ఆ తర్వాత బదిలీ జరిగాక విచారణ సమయంలో లేకపోవడం ఇంకా ఇతర కారణాల చేత కేసులు నీరుకారిపోకూడదని పేర్కొన్నారు. సాధ్యమైనంత తొందరలోనే కేసులు పరిష్కరించే విధంగా వేగవంతం చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. యువతీ యువకులు చదువులు వదిలిపెట్టి ప్రేమలు పెళ్లిళ్లు అంటూ తమ విలువైన జీవితాలు కూడా నాశనం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. సామాజిక అసమానతలు కూడా పరువు హత్యలకు దారితీస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యాసంస్థలపై దుష్టుని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వీలైతే అసమానతలను తొలగించేందుకు డ్రెస్ కోడ్ పెట్టిన ఏ అభ్యంతరం ఉండదని అన్నారు.

**పరువు హత్యల పరిష్కారానికి..**

పరువు హత్యలను పరిష్కరించడానికి చట్టపరమైన రక్షణలు, సామాజిక అవగాహన మరియు సంస్కృతిలో మార్పు తీసుకురావడం అవసరం అని మాజీ ఎమ్మెల్యే బక్కని అన్నారు. దీనికి చట్టాల పటిష్టత, సమాజంలో లింగ సమానత్వం, విద్య మరియు కుల, మత భేదాలు లేకుండా ప్రజల మధ్య సహజీవనం వంటివి ముఖ్యమైన ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. పరువు హత్యలను ప్రత్యేకంగా నేరంగా పరిగణించే బలమైన చట్టాలు తీసుకురావాలి. కేసులను త్వరగా పరిష్కరించడానికి, బాధితులకు న్యాయం చేయడానికి న్యాయ వ్యవస్థను బలోపేతం చేయాలి. సమానత్వం కోసం రాజ్యాంగ సూత్రాలను అమలు చేయడం, రాజ్యాంగం అందించిన సమానత్వం, వ్యక్తిగత స్వేచ్ఛ, లింగ వివక్ష లేని సౌభ్రాతృత్వం వంటి హక్కులను పౌరులందరికీ అందేలా చూడాలనీ సామాజిక మరియు సాంస్కృతిక మార్పులు తీసుకురావాలని, స్త్రీలు, పురుషులు సమానమే అనే భావనను పెంపొందించాలనీ సమాజంలో విద్యను ప్రోత్సహించడం ద్వారా పాతకాలపు ఆలోచనలు, అంధ విశ్వాసాలను తొలగించాలనీ కులాలు, మతాల ఆధారంగా వివక్ష చూపకుండా, అందరూ కలిసి జీవించేలా ప్రోత్సహించాలనీ పరువు హత్యలు నేరాలని, ఇవి మానవత్వానికి అవమానమని ప్రజలకు అవగాహన కల్పించాలనీ సంఘటనలు జరిగినప్పుడు పరిహారం ఇచ్చి చేతులు దులుపుపోకుండా సమాజంలో పరిపారుతున్న తెచ్చే విధంగా ప్రభుత్వాలు ఆలోచించాలని పేర్కొన్నారు..

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**౧- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నవంబర్ 25 లోగా దరఖాస్తులు సమర్పించాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25 సాయంత్రం 5.00 గంటల లోగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాల, ఖమ్మం నందు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో చెల్లుబాటు అయ్యే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జతచేయాలని, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు లక్షన్నర ఆదాయం, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ తెలిపారు. విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 పరీక్ష రాసిన వారు మాత్రమే కాకుండా రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పరీక్ష రాయని అనాథలకు మొదట సీట్లు కేటాయించి మిగిలిన వారికి లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నవంబర్ 27న ఉదయం 11.00 గంటలకు టేకులపల్లి టీజీ.ఎస్డబ్ల్యూ. ఆర్.ఎస్. జూనియర్ కళాశాల, డైట్ కళాశాల దగ్గర జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000498046 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ ): మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు



స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పసుల నరసింహ యాదవ్ పల్లె అంజయ్య కానం ఉదయ్ కుమార్ గౌడ్, మున్నూరు యుగేందర్, కంచుకోట నర్సింలు, కంచుకోట మహేష్, పల్లె అశోక్ ,నరేందర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి ,కొక్కుల్ల కుమార్ ,వెంకటేశ్వర్ , కానుగుల మహేష్, కానం సందీప్ గౌడ్ ,ఉడిత్యాల శ్రీశైలం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెక్కాడితే గాని డొక్కాడని ఆ పేద కుటుంబంలో మృత్యు వార్త

**శోకసముద్రంలో కుటుంబ సభ్యులు ఆర్థికంగా చేయూతనిచ్చిన : తోట రామారావు**



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్ అంబేద్కర్ నగర్ ప్రాంతంలో రోజువారి కూలీతో జీవనాన్ని సాగిస్తున్న పులగర కుటుంబ సభ్యురాలు పులగర మేరమ్మ మృతి చెందటంపై ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రాంత ప్రజల పేదల పెన్నిధి జిల్లా బిఆర్ ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు సమాచారం అందుకున్న వెను వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం బాధిత కుటుంబానికి దహన సంస్కరణ నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష్ణ, మస్తాన్, కృష్ణ,వెంకటేష్ అశోక్, శ్రీను, కిషన్ నాయక్, బాబా, రవీందర్, మధు, మహేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు గ్రామంలో కార్తీకమాసము భజన ముగింపు

### అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు పండ్లు పలహారాలు నైవేద్యం సమర్పించారు

### ప్రతి ఒక్కరికి దైవచింతనం ఉండాలిని గూడూరు గ్రామ భజన మండలి.



**(నేటి శుభోదయ):** గూడూరు గ్రామంలో గత నెల రోజుల నుంచి కార్తీక మాసములో భజనలు ప్రతి ఇంటింటికి నిర్వహించారు ఈ కార్యక్రమంలో శుక్రవారం రోజు కార్తీక మాసము చివరి రోజు సందర్భంగా



గూడూరు గ్రామ అభయ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి పండ్లు పలహారాలు నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల్ మాజీ ఎంపీపీ సతీమణి పిన్నింటి హరిత గూడూరు గ్రామ భజన మండలి శాఖ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవచింతన ఉండాలి హిందూ సాంప్రదాయ ప్రకారం గ్రామంలో చిన్నోలు పెద్దలు కలిసి దైవచింతనం ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం భోజనాలు చేయడం వలన గ్రామంలో కొన్ని సమస్యలు తీరుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో భజన మండలి శాఖ సభ్యులు పెళ్లిమడుగు విట్టలయ్య గౌడ్ పెళ్లి మడుగు వెంకటయ్య గౌడ్, గుండు రాములు రమేష్ గౌడ్ ఉప్పల లక్ష్మణ్ మాజీ ఉప సర్పంచ్ దయానంద గుప్తా గుండు నరసింహ అత్తాపురం కాంతారెడ్డి గుండు పిట్టలయ్య గట్టు నరసింహ గుండు నరసింహ కుమ్మరి రాములు పి రాజు గౌడ్ పి కుమార్ గౌడ్ రవీందర్ గౌడ్ పి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం మండలం, వి.వెంకటాయపాలెం (మంచుకొండ ఎస్ ఎల్ ఐఎస్ ) యందునూతనంగా నిర్మించనున్న 33/11 కె.వి. విద్యుత్ ఉప కేంద్రంకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు ఖమ్మం నగర పాలక సంస్థ 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ , ఇతర కార్పొరేటర్లు ,మండల కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో సందడి చేసిన యాంకర్ రష్మీ గౌతమ్

### రేయాన్ష్ మేకప్ మేనేజ్మెంట్ ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,నిజామాబాద్ జిల్లా నూతన మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్,యాంకర్ రష్మీ గౌతమ్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా బోర్గాంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేయాన్స్ మేకప్ మేనేజ్మెంట్ ను శుక్రవారం




అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్త,నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడు ధర్మపురి సంజయ్,పిసిసి కార్యదర్శి రాంభూపాల్,నూడా చైర్మన్ కేశ వేణులు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ యాంకర్,అందాల భామ రష్మీ గౌతమ్ హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో హెూటల్ మేనేజ్మెంట్ రేయన్ష్ ను ప్రారంభించి మూడో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నూతనంగా మేకప్ మేనేజ్మెంట్ను ప్రారంభించడం గొప్ప విషయం అని యాజమాన్యం మహేందర్ కి




హార్థిక శుభాకాంక్షలు,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మోటాడి రెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే కార్యక్రమంలో రష్మీ పాల్గొన్నారు.అలాగే కోర్సులు పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు.

## బడి ఈడు పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి



మంథని రూరల్, నవంబర్- 21 నేటి శుభోదయ :బడి ఈడు పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలని ఉద్దేశంతో సమగ్ర శిక్ష అభియాన్ విద్యా శాఖ ఆధ్వర్యంలో ఓఎస్ సి సర్వేను నవంబర్ 20 నుండి డిసెంబర్ 31 వరకు 40 రోజులపాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ద్వారా సర్వే చేయించబడుతుంది. పాఠశాలలో చదువుతు చదువు మధ్యలో మానేసి ,ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన పిల్లలను గుర్తించి వారి స్థాయిని బట్టి క్లాసులలో చేర్పించే విధంగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ సర్వే నిర్వహిస్తున్నారు. ఆ సర్వేలో భాగంగా రెండో రోజైన శుక్రవారం రోజున జడ్పిహెచ్ఎస్ ఆరెంద పాఠశాలలోని మల్లారం గ్రామంలో దూడపాక ఆది తండ్రి సతీష్ ఎనిమిదవ తరగతి చదువుతూ గత మూడు నెలలుగా పాఠశాలకు వెళ్లకుంట ఇంటి వద్దనే ఉన్నట్లుగా గుర్తించి వారి తల్లిదండ్రులను కలిసి పిల్లవాడితో మాట్లాడి చదువు కోవడం వల్ల ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చని తెలియజేస్తూ పాఠశాలలో చేరే విధంగా సిఆర్పి మల్లన్న వారి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లవాడు పాఠశాలలో జాయిన్ అవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఆరెంద పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గియశోధిన్, గణిత ఉపాధ్యాయుడు సహిందర్ పాల్గొన్నారు.

## అసత్య ఫిర్యాదులతో బెదరింపులకు గురి చేసిన దానయ్య గౌడ్‌పై ఫిర్యాదు చేసిన నిజామాబాద్ ఎక్సైజ్ సీఐ స్వప్న

### ఫిర్యాదు మేరకు దానయ్యపై పోలీసులు కేసు నమోదు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 21(నేటి శుభోదయ): ఈజీ మనీ కోసం..కష్టపడ కుండా డబ్బులు దండుకోవడం పరిపాటిగా మారింది.బ్లాక్ మెయిల్ చేయడం,లేని ఫోని ఆరోపణలు,అసత్య ఆరోపణలతో ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని,భారీగా ముడుపులు తీసుకుంటున్నా మీరు మాకు కొంత డబ్బు ఇవ్వాలని,లేదంటే ముడుపులు తీసుకుంటున్నారని లేఖలు రాస్తామని,ఫిర్యాదు చేస్తామని లేఖలను పంపిస్తూ డబ్బులు డిమాండ్ చేసిన ఘటన నిజామాబాద్‌లో వెలుగులోకి వచ్చింది.తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు లేఖలను వారికే పంపి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసిన థోర్ప్వారు దానయ్య గౌడ్‌పై ఎక్సైజ్ మహిళ సీఐ స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**వివరాల్లోకి వెళితే...**

నిన్న మొన్నటి వరకు ఎస్టీఎఫ్ విభాగంలో పని చేస్తూ అక్రమార్కులకు నిద్ర లేకుండా చేసిన సీఐ పి.స్వప్న ఈ మధ్యనే నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సీఐగా బదిలీ అయ్యారు.మద్యం షాపుల దరఖాస్తూలు,డ్రాల్లో బీజీగా ఉన్నారు.ఇదే సమయంలో తెలంగాణ కల్లుగీత వృత్తి సంఘం అధ్యక్షుడు దానయ్య గౌడ్ నిజామాబాద్ సీఐ పి.స్వప్నకు ఫోన్ చేసి నాకు డబ్బులు కావాలి,లేదంటే మీపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తానని పలుమార్లు ఫోన్ చేశాడు.మీరు నెలకు రూ.9.25లక్షల ముడుపులు తీసుకుంటున్నారని బెదిరిస్తూ మాకు డబ్బులు కావాలని బెదరించాడు.దానయ్య బెదరింపులకు సీఐ




భయపడక పోవడంతో ఫోన్లను ఎత్తడం సీఐ స్వప్న మానివేశారు. ఫోన్లకు సీఐ స్వప్న భయపడడం లేదని భావించిన దానయ్య గౌడ్ మూడు పేజీల అవినీతి లేఖలను ఏసీబీకి రాస్తున్నట్లు రాసి.. ఆ లేఖలను సీఐ కి పంపించారు.డబ్బులు ఇవ్వకుంటే ఈ లేఖలను ఏసీబీతోపాటు ఉన్నతాధికారులకు పంపిస్తానని బెదరింపులకు గురిచేస్తూ లేఖలు పంపించాడు.సీఐ స్వప్న దానయ గౌడ్ రాసిన లేఖలను నిజామబాద్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి,ఈఎస్ మల్లారెడ్డికి పంపించి బెదరింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు.మరో అడుగు ముందుకు వేసిన సీఐ స్వప్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చ్కెతన్య వద్దకు వెళ్లి చెప్పారు.డబ్బుల కోసం దానయ్య గౌడ్ చేసిన ఫోన్లు,రాసిన అసత్య ఆరోపణల లేఖలను పోలీసులకు చూపించి విషయాన్ని పోలీసులకు వివరించారు.ఈ బాగోతాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని భావించిన సీపి సాయి చ్కెతన్య నిజామాబాద్ మూడవ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాల్సిందిగా అదేశించారు.సీఐ ఫిర్యాదు మేరకు పోలీసులు దానయ్య గౌడ్‌పై 308/4 ఎక్స్‌ట్రాన్స్ కేసు నమోదు చేశారు.ఇదే దానయ్య గౌడ్ తెలంగాణ కల్లు గీతా వృత్తి సంఘం అధ్యక్షుడిగా చెప్పుకుంటు హైదరాబాద్,రంగారెడ్డి,మెదక్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ యంత్రాంగాన్ని బెదరింపులకు గురి చేసిన సంఘటనలు కూడ వెలుగు చూసాయి.తనను కూడ ఇలా బెదిరింపులకు గురి చేశాడని బాన్సవాడ సీఐ దీలిప్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు.ఈ దానయ్య గౌడ్ గత కొంత కాలంగా రంగారెడ్డి,మెదక్,హైదరాబాద్,సిద్ధిపేట్ ప్రాంతాల్లో అసత్య అరోపణలతో లేఖలు రాస్తూ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూళ్లు చేస్తున్న సంఘటనలు మా దృష్టికి వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారుల సంఘం అధ్యక్షుడు జె.హరి కిషన్‌తో,డిప్యూటి కమిషనర్లు సంతాకలు చేసి దానయ్య గౌడ్‌పై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌ను కోరారు.సీఐ స్వప్న ఫిర్యాదు మేరకు దానయ్య గౌడ్‌పై పోలీసులు విచారణ చేపట్టారు.ఇలాంటివాటిపై ఫిర్యాదు చేసిన సీఐ స్వప్నను ఎక్సైజ్ శాఖ అధికారులు అభినందించారు. ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన దానయ్య గౌడ్ తో పాటు మరికొంతమంది బ్లాక్ మెయిలర్లు ప్రభుత్వ యంత్రాంగాన్నే బెదిరింపులకు గురిచేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

## ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఫుట్ పాత్ పై ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించాలి**

**రాంగ్ రూట్ డ్రైవింగ్ అరికట్టేందుకు పటిష్ట చర్యలు**

**నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా



కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధాన రోడ్లకు సంబంధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్



పాత్ పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరాలలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతికత సహాయంతో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్ల ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు



పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ డిఇ ధరణి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ - ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో సమావేశం

### మున్సిపల్ వ్యర్థాలనులను బయో మెడికల్ వ్యర్థాలతో కలిపి పారవేయకూడదు

### ప్రభుత్వం జారీ చేసిన గైడ్లైన్స్ పాటించాలి

### అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ



మంథని / రామగుండం, నవంబర్-21, నేటిశుభోదయ: రామగుండం మున్సిపల్ పరిధిలో బయో%-%మెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణపై శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మున్సిపల్ కమిషనర్ (రామగుండం) జె. అరుణ శ్రీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, డెంటల్ క్లినిక్స్, స్కాన్ సెంటర్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ మాట్లాడుతూ.... మున్సిపల్ వ్యర్థాలతో బయోమెడికల్ వ్యర్థాలను కలిపి పారవేసిన ఆసుపత్రిపైనా కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు. దీని వల్ల మున్సిపల్ కార్మికులు ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఉందని అలాగే ఇది పర్యావరణ కాలుష్యం, ప్రజారోగ్యానికి



ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. అన్ని ఆసుపత్రులు అధీకృత బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీలతో తప్పనిసరిగా టై-అప్ చేసుకోవాలని, మున్సిపల్‌కు ఇస్తున్న వ్యర్థాలలో బయోమెడికల్ వ్యర్థాలు కనిపిస్తే బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం-2016, మున్సిపల్ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారం జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని ఆసుపత్రులు, క్లినిక్స్, దయాగ్నస్టిక్ సెంటర్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి ఎన్ ఓ సి తప్పనిసరిగా కలిగి ఉండాలని, అలాగే గుర్తింపు పొందిన బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీతో టై-అప్ పొందాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన గైడ్‌లైన్స్ మేరకు బయోమెడికల్ వేస్ట్‌ను సోర్స్ వద్దనే (ఓటీ, వార్డు, లేబర్ రూమ్, ఇంజెక్షన్ రూమ్, ల్యాబ్‌లు) కలర్ కోడ్ బిన్స్‌లో వేరు చేయాలని తెలిపారు. సెగ్రిగేషన్ సరిగా చేయకపోతే ఏజెన్సీలు వ్యర్థాలను తీసుకునేందుకు నిరాకరించే అవకాశం ఉందని, అప్పుడు అవి మున్సిపల్ వేస్టేజ్‌తో కలుపబడే ప్రమాదం ఉందని చెప్పారు. అలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏజెన్సీ వాహనం రాకపోయినా, టై-అప్ రిన్యువల్ చేసు కోక పోయినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సమాచారం అందిస్తే, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటమని తెలిపారు. ఆరోగ్య శాఖ కు తెలియ జేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 ప్రకారం చర్యలు తీసుకుంటామని అని అన్నారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రుల యాజమాన్యాలు, డాక్టర్లు, ఐ.ఎం.ఎ. సభ్యులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపాలిటీ సీనియర్ అదనపు - డిప్యూటీ కమిషనర్లు, డా. కృపా బాయి(ఆర్.ఎం.ఓ.,ప్రభుత్వజనరల్ఆసుపత్రి, రామగుండం), బయో మెడికల్ వేస్ట్ ఏజెన్సీ ప్రతినిధి సతీశ్, ఐ.ఎం.ఎ. అధ్యక్షులు క్యాస శ్రీనివాస్, డాక్టర్లు లక్ష్మీవేణి, డా. రాపోలు వనజ, డా. దామెర అనీల్ కుమార్,ప్రైవేట్ఆసుపత్రులయజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

శనివారం - 22 - నవంబర్ - 2025

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో ప్రకాశిస్తున్న నేటి జర్నలిజం

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రజాస్వామ్యం లో అత్యంత ప్రాధాన్యత ను సంతరించుకున్న మీడియా రంగం నేడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో ప్రకాశిస్తూ విశేష అభివృద్ధి సాధించిందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని 13 వ నెంబర్ బస్తీ లో గల విజ్ఞాన్ విద్యాసంస్థ లో ప్రజాస్వామ్యం లో నేటి జర్నలిజం అనే అంశం పై నిర్వహించిన చర్చాగోష్ఠి లో సూర్యనారాయణ మాట్లాడారు. ప్రస్తుతం అన్ని హంగులతో జర్నలిజం ఒక మహా వృక్షంగా విలసిల్లుతోందని హర్షం వ్యక్తం చేశారు. పత్రికా రంగం లో గణనీయమైన మార్పులు వచ్చాయని జర్నలిజం విశేషం గా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. మూడు దశాబ్దాల క్రితం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని రోజుల్లో పత్రికాకార్యాలలో ప్రెస్ వర్కర్లు ఎంతో కష్టపడి అక్షరాలను ఏర్చి పేర్చి కూర్చి పత్రికలను ముద్రించే వారని అన్నారు. అప్పట్లో జర్నలిస్టులు ఎంతో వ్యయప్రయాసలతో వార్తలు సేకరించేవారని, పత్రికా ప్రచురణ కేంద్రాలకు వాటిని పంపటానికి పోస్ట్ఆఫీస్ ప్రధాన ఆధారం గా ఉండేదని అన్నారు. ప్రింటింగ్ టెక్నాలజీ లో స్టేట్ ఆఫ్ ఆర్ట్ పరిజ్ఞానం అమలులోకి వచ్చిన తరువాత కంప్యూటర్, స్కానర్ల తో ఎప్పటికప్పుడు వార్తలు, ఫోటోలు పంపటం జరుగుతుందని అన్నారు. పత్రికారంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరూ స్వాగతిస్తున్నారని, ప్రింట్ మీడియా తో పాటు ఎలక్ట్రానిక్ , డిజిటల్ మీడియా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ప్రజలు వార్తపత్రికలను విశేషం గా ఆదరించారని సమాజం లో జర్నలిస్టకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని అన్నారు. ఎంతోమంది జర్నలిస్టు వృత్తి లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తిస్తూ జర్నలిజాన్ని సుసంపన్నం చేసారని ఆయన ప్రశంసించారు. విజ్ఞాన్ విద్యాసంస్థ అధినేత సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ నిరంతరం మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా జర్నలిజం ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని, ప్రపంచంలో ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో కుగ్రామాలకు సైతం తెలిసి పోతుందని ప్రజాస్వామ్యనాల్గవ ధ్వజస్తంభం గా భాసిల్లుచున్న ఈ రంగం భవిష్యత్ లో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలాష వ్యక్తం చేశారు. సంస్థ కరెస్పాండంట్ జి వి నర్సయ్య మాట్లాడుతూ ఎందరో మహనీయులు భారత జర్నలిజం రంగాన్ని సుసంపన్నం చేసి ప్రపంచంపటం లో నిలిపారని. కృషి , దీక్ష , దక్షత , రాజ్యాంగ స్ఫూర్తి తో పాత్రికేయులు తమ విధులకు సంపూర్ణ న్యాయం చేస్తూ విధులు నిర్వహించడం అత్యంత ప్రశంసనీయమని కొనియాడారు .

# త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ సీపీఐ



ఏన్కూర్, నవంబర్ 21 , (నేటి శుభోదయం):: ఖమ్మం లో జరిగే 100 సంరాల ఉత్స వాలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నర్సింహ పిలుపు నిచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని గద్వాల నుండి ప్రారంభమై బస్ యాత్ర శుక్రవారం ఖమ్మం జిల్లాలో ప్రవేశించి కొణిజర్ల, వైరా,తల్లాడ, మీదగా ఏన్కుర్ వచ్చినా బస్ జతా కి సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తోఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన సెంటర్ జరిగిన సభ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నర్సింహ మాట్లాడుతూ .,.... దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన పార్టీ దేశంలో పెద ప్రజల హక్కుల కోసం,చట్ట సభల్లో అనేక చట్టాలను చేయించి పెద ప్రజల అభ్యున్నతి కోసం పని చేసిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ.ఒక ఘనమైన చరిత్ర కల్గి ఉన్న పార్టీ సీపీఐ తప్ప



మరొక పార్టీ లేదు.దేశంలో ఒక నియంతృత్వ పాలన కొనసాగుతుంది. ప్రశ్నించే గొంతుక లను అణిచివేస్తు కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తుందిని, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తే ఉద్యోగులను రోడ్డు మీదకు తీసుకొస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగించాలని కోరారు.డిసెంబర్ 26 న ఖమ్మం లో లక్షలాది మంది తో జరిగే భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ బస్ జతలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, సహాయ కార్యదర్శి జిల్లా సమితి సబ్యులు అమరనేని వీరభద్రం,బానోత్ రాంబాబు మండల నాయకులు మాడినేని వెంకన్న, నగదర్ రావు,పొన్నం రాంబాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పురపాలక సంఘ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి పురపాలక శాఖ తన చర్యలను మరింత బలోపేతం చేస్తోంది



బాపట్ల పురపాలక సంఘం, బాపట్ల ప్రతినిధి నవంబర్ 21 ( నేటి శుభోదయ): బాపట్ల పురపాలక సంఘ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి పురపాలక శాఖ తన చర్యలను మరింత బలోపేతం చేస్తోంది. ఈ క్రమంలో పురపాలక కమిషనర్ శ్రీ జి. రఘునాథ రెడ్డి గారి ఆదేశాల మేరకు నేడు నగరంలో విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరిగినది. ఈ ప్రత్యేక తనిఖీలు శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎస్.హెచ్. కరుణ, సుభాష్ నజీర్ ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ సిబ్బంది సమన్వయంతో పట్టణంలోని సూర్యలంక రోడ్, జీబీసీ రోడ్, రథం బజార్ ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. తనిఖీల సందర్భంగా నిషేధాన్ని పట్టించుకోకుండా ప్లాస్టిక్ బ్యాగులు మరియు ఇతర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను అమ్మిన, నిల్వ చేసిన అనేక దుకాణాల నుండి సుమారు 10 కిలోల నిషేధిత ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. తనిఖీల అనంతరం కమిషనర్ శ్రీ జి. రఘునాథ రెడ్డి గారు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉల్లంఘన చేసిన దుకాణ యజమానులపై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి ఎవరు మినహాయింపు కాదని, వ్యాపారవేత్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని, ఇకపై ఎక్కడైనా ప్లాస్టిక్ అమ్మకం, నిల్వ లేదా వినియోగం గుర్తించినట్లయితే భారీ జరిమానాలు విధించడం మాత్రమే కాకుండా, అవసరమైతే దుకాణ లైసెన్స్ రద్దు వరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అలాగే కమిషనర్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ..

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయమైన పర్యావరణ అనుకూల ఉత్పత్తులను వినియోగించే అలవాటు పెంపొందించుకోవాలని గుర్తు చేశారు. ముఖ్యంగా బాపట్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత, శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పట్టణముగా రూపొందించడంలో ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సహకరించాలని కోరారు.

# ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు




బాపట్ల ప్రతినిధి నవంబర్ 21 (నేటి శుభోదయ) ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఈవీఎం గోదాములను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల అనుసరించి ఈవీఎం గోదాముల భద్రతను ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాలు పని తీరుపై ఆరా తీశారు. పోలీసుల భద్రతను పరిశీలించారు. ఎలాంటి సమస్యలు రాకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి**

**రఘునాధపాలెం మండలం వివి పాలెం లో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి శుక్రవారం రఘునాథపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్



స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు. ప్రజలందరూ చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో




ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్



భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యం, దీపకాంతి శోభ కలగలిసిన అపురూప ఘట్టానికి ఖమ్మం నగరం వేదికైంది

( నేటి శుభోదయ): భక్తి పారవశ్యం, దీపకాంతి శోభ కలగలిసిన అపురూప ఘట్టానికి ఖమ్మం నగరం వేదికైంది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని, స్థానిక డిగ్రీ కాలేజీ మైదానంలో శ్రీ చక్ర భక్తి చానెల్, సిటీ చానెల్, జీటీపీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'కోటి దీపార్చన' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సంధ్యా సమయాన మైదానం అంతా వేల సంఖ్యలో









వెలిగిన దీపపు కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందింది. ఆ దృశ్యం భక్తులకు కనువిందు చేయడమే కాక, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ మహాలింగార్చన, కోటిదీపార్చన కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కార్తీక మాసం పరమ పవిత్రమైనదని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఖమ్మంలో నిర్వహించడం తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ద్వారా సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నిర్వాహకులు ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు కూడా నిర్వహించాలని కోరారు. ఈ కోటి దీపార్చన కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వేలాది మంది మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మైదానం అంతా దీపాలతో నిండిపోవడంతో ఏర్పడిన ఆ అద్భుతమైన వెలుగుల వాతావరణం భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది. అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణతో, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగర్ రవి బృందం భక్తి గీతాలను ఆలపించగా భక్తులు మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ చక్ర, సిటీ, జీటీపీఎల్ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. తాగునీరు, వాహనాల పార్కింగ్, భక్తులు దీపాలు వెలిగించేందుకు విశాలమైన స్థలం వంటి అన్ని సదుపాయాలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, విజయ డైరీ



చైర్మన్ చలసాని ఆంజనేయులు, కార్పొరేటర్లు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని దీపార్చనలో పాలుపంచుకున్నారు. ఖమ్మంలో జరిగిన ఈ కోటి దీపార్చన కార్యక్రమం భక్తి భావనను, సామాజిక ఐక్యతను చాటిచెప్పే విధంగా అద్భుతంగా ముగిసింది.

# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్



బాపట్ల ప్రతినిధి నవంబర్ 21 (నేటి శుభోదయ): బాపట్ల:రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ముందుకు వెళ్తున్నామని సభ్యుడు పులిపాటి అమ్మయ్య అన్నారు.ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల గుంటూరు రహదారిలోని బిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాలకు గురి కావొద్దు అంటూ హెచ్చరిక బోర్డును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బంగ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాపట్ల పరిసర ప్రాంతాలలో రోజురోజుకు ప్రమాదాలు అధికమవుతున్నయని వాటిని నివారించేందుకు మా ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరు - బాపట్ల రహదారిలో మా సభ్యులు పులిపాటి అమ్మయ్య ఆర్థిక సహాయంతో హెచ్చరిక బొడ్డును ఏర్పాటు చేశామని, బాపట్ల - కర్లపాలెం రహదారి, సూర్యలంక బాపట్ల రహదారి, బాపట్ల - చీరాల రహదారిలో మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు విశేష కృషి చేస్తున్నారని వారికి చేదోడుగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ మరింత కృషిచేసి ప్రమాదాలను నియంత్రణ చేసి ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, షేక్ సుభాని, బీమా కోటేశ్వరరావు, ఏసోబు, తన్నీరు గోపి, బంగ్రెడ్డి అంకమ్మరావు, పెద్దమళ్ళు శ్రీకాంత్, నరాలశెట్టి సుబ్బారావు, బోట్టు కృష్ణ, యాసం రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేడు పి హెచ్ ఓ పరిధిలో బాలికల హాస్టల్‌లో కంటి వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ): ప్రతినిధి నవంబర్ 21: ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ఆరోగ్య కేంద్రం పరిధిలోని చర్ల పటేల్ గూడ బాలికల హాస్టల్‌లో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 152 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే 46 మంది విద్యార్థినులకు ఇతర వైద్య పరీక్షలు కూడా చేయడం జరిగింది అని, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. క్లస్టర్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ రవి కుమార్ విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు.డాక్టర్ భాగ్యలక్ష్మి, వైద్య పరీక్షలు నిర్వహించి, విద్యార్థినులకు పరిశుభ్రత, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, పాలు, పండ్లు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. వి హెచ్ టైటస్, హెచ్ఇ ఓ, హాస్టల్ పరిసరాలను, పరిశీలించి, ఎక్కడ నీరు, నిలువకుండ, శుభ్రత, పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యలక్ష్మి, రవి కుమార్ (ఆప్తాల్మిక్ ఆఫీసర్), వి. హెచ్. టైటస్ (హెచ్ ఇ ఓ), ఫరీదా, బేగం (హెల్త్ అసిస్టెంట్), హాస్టల్ సిబ్బంది, జయమ్మ, భాగ్యలక్ష్మి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం

**ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదిక**

**బీసీలకు 2024 కులగణన సర్వే ప్రామాణికం**

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ దృష్ట్యా గత పంచాయతీ ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లన్నీ ఈసారి మారతాయని తెలిపింది. మొదటగా ఎస్టీ, ఆ తర్వాత ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల జాబితాను ఎంపిక చేయాలని నిర్దేశించింది. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం అనుమతించగా ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఉన్న 545 గ్రామీణ మండలాల్లో 12,760 గ్రామాలు, వాటిల్లో 1,13,534 వార్డుల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి.ఎన్నికల్లో 50 శాతం మేరకు రిజర్వేషన్లు, మిగిలిన 50 శాతం జనరల్ కేటగిరీ స్థానాలుంటాయి. నీ 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులసర్వే(ఎస్ఈఈఈపీసీ)2024 ప్రకారం.. బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలి. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటాయి. బీసీ రిజర్వేషన్లు ఎస్ఈఈఈపీసీ-2024 సర్వే ప్రాతిపదికన ఉంటాయి. సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవోలు, వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయాలి. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటాయి. ఎక్కడైనా జనాభా సమానంగా ఉంటే లాటరీ ద్వారా రిజర్వేషన్లను ఖరారు చేయాలి.

## మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉంటాయి

సరి సంఖ్యలో సీట్లకు సమస్య లేదు. బేసి సంఖ్యలో సీట్లు ఉంటే 0.5 శాతాన్ని పరిగణనలోనికి తీసుకోవద్దు. సున్నాను పరిగణించి నిర్ణయం తీసుకోవాలి. ఉదాహరణకు.. ఏదేని మండలంలో 11 సీట్లు ఉంటే 5.5 శాతం రిజర్వేషన్ రావాలి. 0.5ను పరిగణనలోనికి తీసుకోకుండా 5 సీట్లనే కేటాయించాలి. పంచాయతీ ఎన్నికల కోసం రిజర్వేషన్లు, జనరల్ కేటగిరీలో ఒకసారి సీటు కేటాయించిన తర్వాత మార్పులు చేయరాదు. అన్నీ సరిచూసుకునే ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల్లో పేర్కొంది.

# రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రధాన లక్ష్యం బాపట్ల పట్టణ సీఐ రాంబాబు..

**రోడ్డు ప్రమాదాలు- నివారణ**

**"మన భవిష్యత్తు - మన కుటుంబం-మన సంక్షేమం మన చేతుల్లోనే ఉంది**




బాపట్ల జిల్లా గౌరవనీయులైన ఎస్పీ శ్రీ ఉమామహేశ్వర్ గారి ఆదేశాల మేరకు, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు గారి సూచనల మేరకు బాపట్ల పట్టణంలో అతివేగంతో వాహనాలు నడపడం,రాష్ డ్రైవింగ్,హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం మరియు మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయడం ద్వారా ఏ విధంగా యాక్సిడెంట్ అవుతున్నాయి ఈ రోడ్డు ప్రమాదాల వలన యువత తమ భవిష్యత్తును ప్రాణాన్ని ఏ విధంగా కోల్పోతున్నారు అనే అంశాల పట్ల , పై విధంగా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి వారికి పలు అంశాల పట్ల రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎంత నష్టపోతాయి, అనే అంశాల పట్ల హెల్మెట్ గురించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ పట్టణంలో ప్రతి సెంటర్లో కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది. ఈ అవగాహన కార్యక్రమం లో ఇటీవల చీల్ రోడ్డు సెంటర్లో హెల్మెట్ ధరించడం వల్ల ఒక కుటుంబం రోడ్డు ప్రమాదం నుండి కాపాడింది, రోడ్డు ప్రమాదాల వలన ఏ విధంగా ప్రజలు తమ జీవితాలు కోల్పోతున్నారు అనే విషయాల పట్ల పట్టణ సీఐ రాంబాబు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాపట్ల టౌన్ లో ప్రతి సెంటర్ లోనూ యువతకు దిశా నిర్దేశాలు చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేస్తూ,రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కృషి చేస్తున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620